కరీంనగర్ ప్రభాత వార్త
శుక్రవారం 2, సెప్టెంబర్ 2022
16 పేజీలు



## ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై వీడియో కాన్ఫరెన్స్




16వ పేజీలో...

# డిఫెన్స్ అకాడమీల చీకటి దందా!

- నిరుద్యోగ యువతే టార్గెట్
- పుట్టగొడుగుల్లా డిఫెన్స్ అకాడమీలు
- జాబ్ గ్యారంటీ పేరుతో లక్షల్లో వసూలు
- బినామీ పేర్లతో ఆస్తుల మూట
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతే లక్ష్యంగా డిఫెన్స్ అకాడమీల చీకటి దందా కొనసాగుతోంది. దేశ సేవ చేయాలనే సంకల్పంతో ఉన్న యువత బలహీనతను ఆసరాగా చేసుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా డిఫెన్స్‌ల అకాడమిలు ఏర్పాటు చేసి స్వల్పకాలంలో కోట్ల రూపాయలు అక్రమంగా దండుకుంటున్నారు. జాబ్ గ్యారెంటీ పేరుతో ఒక్కో విధ్యార్తి నుంచి లక్షల్లో వసూలు చేస్తున్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నిబంధనలు బేఖాతరు చేస్తూ ఒక్కో విధ్యార్థి నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. కోచింగ్ సెంటర్‌ల నిర్వాహకులు ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు కూడా ఎగ్గొడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ విధ్వంసంలోనూ విధ్యార్థులను రెచ్చగొట్టిన జిల్లా కేంద్రంలోని పలు అకాడమీల విషయంలో జిల్లా ఉన్నతాధికారులు, పోలీసులు చోద్యం చూడడం అనుమానాలకు తావిస్తోంది.





2 లో..

# కొలువుదీరిన గణనాథుడు

- మంత్రి, మేయర్ పూజలు

16 లో..



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** డప్పుల చప్పుళ్ల నృత్యాలు.. వివిధ రూపాల్లో వినాయకమూర్తుల తరలింపు. మహిళలు మంగళహారతులు.. చిన్నారుల కేరింతలు.. ప్రతిష్టాపన పూజలు.. పాటల మోతలు. గణేశుని నామస్మరణలు.. భజనలు, భక్తి పారవశ్యం నడుమ బుధవారం నగరమంతా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పోషణ మాసం నిర్వహణకు ప్రణాళిక రుపొందించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2 లో..

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పౌష్టిక లోపాలు ఉన్న బాల బాలికలను గుర్తించి వారి ఎదుగుదల కోసం చేపట్టబోయే పోషణ మాసం కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ ప్రణాళిక రుపొందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.

## తీగల వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.



2వపేజీలో...

# డిఫెన్స్ అకాడమీల చీకటి దందా!

మొదటి పేజీ తరువాయి

డిఫెన్స్ అకాడమీల ఫీజులు కార్పొరేట్ కళాశాల కంటే ఎక్కువగా ఉన్నాయి.. ఈ డిఫెన్స్ అకాడమీలో పాస్ పర్సంటేజీల శాతం అంతంత మాత్రంగానే ఉంది. కళాశాల ఫీజు ఒక లక్ష నుంచి 2 లక్షల వరకు ఒక్కో విధ్యార్థి నుంచి వసూళ్లు చేస్తున్నారు. ముందుగానే అడ్మిషన్ ఫీజు 5 వేలు, ఇతరత్రా అదనపు ఫీజుల పేరిట 20 వేలు దండుకుంటున్నారు. అడ్మిషన్ల కోసం దసరా నుంచి ఒక్కో సంస్థ 30 మంది టెలీ కాలర్స్ నుంచి ఏర్పాటు చేసి ప్రతి నిరుద్యోగ యువతకు, విధ్యార్థులకు పిఆర్వోల ద్వారా అడ్మిషన్ల కోసం ఫోన్లు చేస్తున్నారు. ఒక్కో విధ్యార్థి అడ్మిషన్‌కు సుమారు 10వేల రూపాయలు పీఆర్వోలకు కమిషన్ ఇస్తున్నారు.

**కోట్లల్లోనే విద్యావ్యాపారం...:** గతంలో సీడి షాప్ నడుపుకునే ఓ వ్యక్తి ఇప్పుడు ఏకంగా ఓ డిఫెన్స్ అకాడమీనే నడుపుతున్నాడు. ఇతను ఏకంగా దాదాపు 50 కోట్లకు పైగా ఆస్తులు కూడగట్టుకున్నాడు.. గత జూన్ నెలలో జరిగిన రైల్వే స్టేషన్ విధ్వంసంలో ఆయన పాత్ర ఉందని ఆడియోలు సైతం బయటికి వచ్చాయి. పై స్థాయిలో పైరవీలు, డబ్బుల మూటలు అప్పజెప్పి కేసుల నుంచి బయటపడ్డట్లు ఆరోపణలున్నాయి. మరో వ్యక్తి ప్రైవేట్ విద్యాసంస్థలో పదివేల రూపాయలకు ఉద్యోగం చేసి ఇప్పుడు ఒక డిఫెన్స్ అకాడమీ అనుమతితో, మరో మూడు డిఫెన్స్ అకాడమీలు అనుమతులు తీసుకోకుండా నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి.. వీరిరువురు ఉదాహరణకే.. మిగిలిన అన్ని డిఫెన్స్ అకాడమీలు వీరి ఆదర్శంగా తీసుకుని నెలకొల్పారు.. అర్హతలు, నిబంధనలకు విరుద్ధంగా డిఫెన్స్ అకాడమీలు నెలకొల్పి అమాయక యువత వద్ద నుంచి దోచుకుని దాచుకుంటున్నారు. కాలేజీలు, డిఫెన్స్ అకాడమీల్లో చేరే సమయాల్లో తక్కువ ఫీజులు అంటూ నమ్మబలికి తీరా జాయిన్ అయ్యాక విధ్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారు.

**పట్టించుకునే అధికారులేరీ...:** గతంలో కొంత మంది విధ్యార్థుల నుంచి సర్టిఫికెట్లతో పాటు బాండ్లు, చెక్కులు, ప్రామిసరీ నోట్లు తీసుకుని డబ్బులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని వేధించిన సంఘటనలు కోకొల్లలున్నాయి. ఈ విషయంపై విధ్యార్థులు, తల్లిదండ్రులు, పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం శూన్యం.. అక్రమాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు కూడగట్టుకుంటున్న అకాడమీలపై అటు పోలీసులు,




ఇటు ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. అక్రమ ఫీజులు వసూలు చేస్తూ వారి సమీప బంధువులు, బినామీల పేర్ల మీద కోట్లాది విలువైన ఆస్తులు కూడగడుతున్నారు. కోచింగ్ సెంటర్లు ప్రభుత్వానికి జిఎస్‌టి రూపంలో, ఇతర పన్నులు చెల్లించాల్సి ఉంటున్నా ఇన్‌కంట్యాక్స్, సంబంధిత అధికారులు మామూళ్లు తీసుకుంటూ పట్టించుకోకపోవడం విశేషం.. ఓ ఇరువురు పోలీసులు సైతం ఇందులో కీలక పాత్ర పోషించి నిర్వాహకులను కాపాడుతున్నారని తెలిసింది. ఇప్పటికైనా ప్రభుత్వం అనుమతి, అనుమతి లేని డిఫెన్స్ అకాడమీలపై శ్రద్ధ పెట్టి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఆదేశాలొస్తే చర్యలు తీసుకుంటాం..: రాజ్యలక్ష్మి, డిఐఈవో, కరీంనగర్**

ప్రైవేట్ డిఫెన్స్ అకాడమీలు ఎక్కువ ఫీజులు వసూలు చేసుకున్నట్లు తెలుస్తుంది. కానీ మాకు ప్రభుత్వం నుంచి ఎటువంటి జీవోలు, ఆదేశాలు లేవు..ప్రభుత్వ కాలేజీలో చదువుకుంటే మంచిదే కదా.. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేనప్పుడు ప్రైవేట్ ఫీజులపై మా కట్టడి ఏముండదు..

## తీగల వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులు, గుత్తేదారులతో కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీగల వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు. వంతెన వద్ద వియూపి (వెహికిల్ అండర్ పాస్) పనులు సదాశివపల్లె, బొమ్మకల్ వద్ద పనులను పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయడానికి 24 గంటల పాటు పనులు నడిచేలా అవసరమైన లేబర్‌ను నియమించుకోవాలని సూచించారు. అప్రోచ్ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించే పనుల కోసం వెంటనే టెండర్లను పిలిచి పనులను ప్రారంభించాలన్నారు. జిల్లా కలెక్టర్ అంతకుముందు కమాన్ నుంచి తీగలవంతెన వరకు అప్రోచ్ రోడ్డు పనులు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జివి శ్యాం ప్రసాద్‌లాల్, ఆర్అండ్‌బి ఈఈ సాంబశివరావు, ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఆర్అండ్‌బి డీఈలు, ఏఈలు, కాంట్రాక్టర్ కమాలొద్దీన్ తదితరులున్నారు.

## అంతర్ మండలాల సర్వే నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కుమార్ దీపక్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



ఓడిఎఫ్ ప్లస్‌పై అంతర్ మండలాల సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కుమార్ దీపక్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మండల పంచాయతీ అధికారులకు, ఎపిఓలకు, ఎపిఎంలకు సూచించారు. ఈ మేరకు గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఓడిఎఫ్ ప్లస్ కింద 224 గ్రామాలు, 13 మండలాలలో మోడల్ పంచాయతీలుగా ప్రకటించిన వాటిలో గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటిని పారిశుద్ధ్య, మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు, తడి చెత్త, పొడి చెత్త, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలలో ఓడిఎఫ్ ప్లస్ అంశాలపై సర్వే నిర్వహించి రోజూ వారీగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, పంచాయతీ అధికారి చంద్ర మౌళి, సోషల్ వెల్ఫేర్ అధికారి పాల్గొన్నారు.

# పోషణ మాసం నిర్వహణకు ప్రణాళిక రుపొందించాలి

మొదటి పేజీ తరువాయి



గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో మహిళ శిశు సంక్షేమ వైద్యరోగ్య శాఖ అధికారులతో పోషణ మాసం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అరు సంవత్సరాలలోపు ప్రతి బాల బాలికలు సరైన ఎత్తు, వయసు, బరువు కలిగి ఉండేలా ప్రత్యేకంగా పరిశీలించి వారి స్థితిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లాలో పోషణ లోపం ఉన్న 903 మంది అరు సంవత్సరాల బాల బాలికలను గుర్తించడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వీరికి పౌష్టికహారం అందించాడానికి సంక్షేమ శాఖ అధికారులు, ఆరోగ్య పరమైన లోపాలను గుర్తించి వాటి నుండి బాధిత చిన్నారులు త్వరితగతిన కోలుకునేలా వైద్యఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు అదేశించారు.

**శిశు సంక్షేమ, వైద్యరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ అభినందన**

పోషణ మాసంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ ప్రగతి సాధించి రెండో స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంక్షేమశాఖ, వైద్యఆరోగ్య శాఖ సిబ్బందిని అభినందించారు. ఈ సమవేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, వైద్యఆరోగ్య అదికారి సుమాన్ మెహన్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ మురళిదర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, శ్యాం సుందర్ రావు, తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**- పెద్దపల్లి డిసిపి రూపేష్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి డిసిపి సిహెచ్. రూపేష్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ సూచించారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన వారు మాట్లాడారు. గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి గణేష్ మండలి వారు విధిగా పోలీసు శాఖ నుంచి ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అనమతి తీసుకోవాలని, అనుమతి కోసం దరఖాస్తు చేసే టప్పుడు వివరాలు సమర్పించాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఇతరులకు ఇబ్బంది కలిగిచంకుండా ప్రశాంతయుత వాతావరనంలో నిర్వహించుకోవాలని, గణేష్ విగ్రహాలను ప్రధానరహదారులు, ప్రజలు తిరిగే రోడ్లపై, కాలి బాటలపైన ప్రతిష్టించరాదని, వాహనదారులకు, ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అడ్డంకులు కలిగించ్చవద్దని తెలిపారు. గణేష్ మండపాలలో తొమ్మిది రోజుల పాటు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత శాఖ ద్వారా అవసరమైన అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తూ అవసరమైన అనన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలుంటాయని, తొమ్మిది రోజుల పాటు రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సిఐలు రమేష్‌బాబు, రాజ్‌కుమార్ గౌడ్, ఎస్ఐ స్వామి, కానిస్టేబుల్స్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మైస రాజేష్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు అయోధ్య రవి, క్రిస్టియన్ చర్చ్ పాస్టర్ లాజరస్, ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ తదితరులున్నారు.



## ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను పరామర్శించిన

**బిజెపి జిల్లా మోర్చా నాయకులు**

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త:** హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేంధర్ తండ్రి ఈటల మల్లయ్య పరమపదించగా జిజెపి జిల్లా మోర్చా నాయకులు గురువారం కమలాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఇంట్లో పరామర్శించారు. ఇందులో బిజెపి జిల్లా యువ మోర్చా అధికార ప్రతినిధి కుర్మ రమేష్, జగిత్యాల పట్టణ నాయకులు కోటగిరి వినయ్, రాజశేఖర్, తిరుపురం సాయి కృష్ణ, హర్షవర్ధన్, హేమంత్, శ్రవణ్, అరుణ్, శివ, రాజు, శ్రీను, రాజేంధర్, రవి, జీవన్, కృష్ణ, శశి, జగిత్యాల పట్టణ, రూరల్ మండల నాయకులు ఉన్నారు.



# బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

## -తిమ్మాపూర్ మండల పరిశీలకులు ముత్యాల జగన్‌రెడ్డి

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం లోని తిమ్మాపూర్ మండలం లో నిర్వహించే బైక్ ర్యాలీ ని విజయవంతం చేయాలని తిమ్మాపూర్ మండల కార్యక్రమ పరిశీలకులు, బీజేపీ సీనియర్ నాయకులు ముత్యాల జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పోరండ్ల గ్రామంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమ పరిశీలకులుగా హాజరైన జగన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలనుండి 500బైక్ లతో ర్యాలీ లో పాల్గొనాలని కోరారు. సుమారు రెండు రోజుల పాటు మండలంలో ర్యాలీ ఉంటుందని ఇందుకు సంబంధించి అన్నీ ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. సెప్టెంబర్ 2నుండి మానకొండూర్ మండల కేంద్రం నుండి ర్యాలీ మొదలవుతుందని ఆయన తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల తరపున పార్టీ తరపున పోరాటం చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామం లోని కార్యకర్తలు బైక్ ర్యాలీకి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించాలని సూచించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసేందుకు మండల పార్టీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వ రాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా కార్యదర్శి బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, మండల అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంది రాజేందర్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, కందుకూరి విశ్వ రూపచారి, బూత్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు

మంథని - ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలో వినాయకులు వాడవాడల కొలువుదీరాయి. బుధవారం ఉదయం బాజాభజంత్రీల నడుమ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆయా వీధుల్లో వినాయక వి గ్రహాలను నెలకొల్పారు. పట్టణంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న వినాయక మండపాలు పెంజ రుకట్ట, రావులచెరువుకట్ట, నడివీధిలలో సైతం గణేష్ విగ్రహాలను ప్రతి ష్టించారు. వీటితో పాటు పట్టణంలోని గాంధీచౌక్, విశ్వ బ్రాహ్మణ వీధి, స్వర్ణకారసంఘం, ఆర్యవైశ్యసంఘం, పద్మ శాలివీధి, పోచమ్మవాడ, వాగుగడ్డ, లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో, తమ్మిచెరువుకట్ట, మందాట, పాతబస్టాండ్ ఏరియా, ఎరుకల గూడెం, కూరగాయల మార్కెట్ ఏరియాతో పాటు పలువాడల్లో దాదాపు 50కిపైగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. వీటితో పాటు మండలంలోని ప్రతి గ్రామంలోవినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేస్తారు. కాగా వినాయక మండపాల వద్ద ఏలాంటి ఇబ్బందులు రాకుండా నిమజ్జనం సమయంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబందించి నియమనిబంధనలను వినాయక మండపాల నిర్వాహకులకు అందించారు.

## ఆర్జీ3లో 70 శాతం బొగ్గు ఉత్పత్తి

రామగిరి-ప్రభాతవార్త




రామగరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఆగస్టు నెలలో 70 శాతం, ఏఎల్‌పిలో 76 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సాధించినట్లు జనరల్ మేనేజర్లు (టివి రావు) తన్నీరు వెంకటేశ్వర్ రావు, ఎన్‌వికె. శ్రీనివాస్‌లు బుధవారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్త ఆర్జీ3 జనరల్ మేనేజర్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనరల్ మేనేజర్లు (టివి రావు) తన్నీరు వెంకటేశ్వర్ రావు, ఎన్‌వికె. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఆగస్టు నెలలో ఆర్జీ3 ఏరియాలో 3.60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 2.51 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని చేసి 70 శాతం నమోదైనదని, అదే విధంగా ఓబి తొలగింపుల్లో 32.5 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 24.8 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 60శాతం నమోదైదన్నారు. అలాగే ఓసిపి1 సిహెచ్‌పి నుంచి 04.02 లక్షల టన్నులు బొగ్గు రవానా జరిగిందన్నారు. అదే విధంగా అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజేక్టులో 01.77 లక్షల టన్నులకు గాను 01.34 టన్నుల బొగ్గును సాధించి 76 శాతం నమోదైందన్నారు. ప్రతి కార్మికుడు నిత్యం విధుల నిర్వహణ సమయంలో తూచా తప్పాకుండా రక్షణ సూత్రాలను పాంటిచి విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా ఇంజనీరు ఎలీషా, ఐఈడి డిజియం కె. చంద్రశేఖర్, పర్సనల్ డిజియం విలాస్ పొద్దారు, సివిల్ ఎఈ పద్మరాజు, డివైపిఎంలు కావురి మారుతి, రవీందర్ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ శ్రావణ్ కుమార్, కోఆర్డినేటర్ లక్ష్మణ్ తదితరులున్నారు.

## ఘనంగా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జన్మదిన వెడుకలు

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మడలం యువ నాయకుడు ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎమ్‌డి సాదుల్ జన్మదినం సందర్బంగా ఈ రోజు మనకోండూర్ క్యాంప్ కార్యలయంలో తెలంగాణ రాష్త్ర సాంస్కృతిక సారథి చైర్మేన్ మనకోండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ కలసి ఆశీర్వాదం తీసుకున్నార్ కేక్ కట్‌చేసి సాదుల్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినా ఎమ్మేల్యే రసమయి బాలకిషన్. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్ల జేడ్పి వైస్ చైర్మేన్ సిద్దం వేణు గొట్టిపర్తి పర్శరాం. మీసరగండ్ల అనిల్ కుమార్. సావనపేల్లి అనిల్ కుమార్. ర్యాగటి రమేశ్. కార్యలయ సిబ్బంది శుభాకాంక్షలు తేలిపార్

## ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలి

### సీఎండి శ్రీధర్

రామగిరి-ప్రభాతవార్త



ప్రతి ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ప్రతి నిత్యం రక్షణతో సాధించాలని సింగ రేణి సంస్థ సీఎండి నడిమెట్ల శ్రీధర్ గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ చైర్మేన్ నడిమెట్ల శ్రీధర్ సంస్థలోని ఏరియాల జనరల్ మేనేజర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్ సమావేశం నిర్వహించగా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (టివి రావు) తన్నీరు వెంకటేశ్వర్ రావు పాల్గోన్నగా ముందుగా ఏరియాలోని ఉత్పత్తి లక్ష్యాలను సీఎండికి వివరించారు. అనతరం సీఎండి నడిమెట్ల శ్రీధర్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా భారీ స్థాయిలో కురిసిన వర్షంతో నిర్ధేశించిన లక్ష్యాలను సాధించలేక పోవడం బాధకరమని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం వర్షాలు తగ్గుముకం పట్టాయని ఈ క్రమంలో ఆయా ఏరియాలోని జనరల్ మేనేజర్లు ప్రణాళికలతో నిర్ధేశించిన లక్ష్యాలను కలిసి కట్టుగా సాధించుకోవాలని సూచించారు. ఆర్జీ3 ఏరియా నుంచి జీయంతో పాటు ఏరియా ఇంజనీరు ఎలీషా, ఓసిపి1,2 పిఓలు రాధాకృష్ణ, మచ్చ్యగిరి నరేందర్ హీర్యాలున్నారు.

## కెవికె,హార్టికల్చర్ ఆధ్వర్యంలో హరితహారం

రామగిరి-ప్రభాతవార్త



నేడు రామగిరి మండలంలోని కెవికె, హార్టికల్చర్ ఆధ్వర్యంలో మెగా హరితహారం కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని గురువారం హార్టికల్చర్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ ప్రభావతి, కెవికె. కో ఆర్డినేటర్ డాక్టర్ అమగంటి శ్రీనివాస్‌లు తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కెవికె, హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన 144 ఏకరాల భూముల్లో సింగరేణి నుంచి 4 వేల మొక్కలను అందిచారని, అలాగే రత్నాపూర్ గ్రామా సహాకారంతో మొత్తం 8 వేల మొక్కల నాటడంకు ఏర్పాట్లను చేశామని, ఈ మెగా హరితహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు వీసీలు, డైరెక్టర్లు, ఆర్జీ3 జీయం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గోన్ననుట్లు తెలిపారు.

## విఆర్‌ఏల నిరహారదీక్షకు డిసిసి అధికార ప్రతినిధి సంఘీభావం

మంథని - ప్రభాతవార్త




గత 39రోజుల నుండి విఆర్‌ఏలు తమ డిమాండ్ల సాదనకోసం రిలేనిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవటం విచారకరమని వెంటనే ప్రభుత్వం విఆర్‌ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ కోరారు. గురువారం మంథని పట్టణంలోని రిలేనిరాహారదీక్షలు చేస్తున్న విఆర్‌ఏల జేఏసికి ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రిలేనిరాహార దీక్షలు చేస్తున్నను ప్రభుత్వం విఆర్‌ఏల సమస్యలను పట్టించుకోకపోవటం శోచనీయమని వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి పేరవేన లింగయ్యాయాదవ్ తదితరులు ఉన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

### - తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన ఉపాధ్యాయులు

మంథని - ప్రభాతవార్త



సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పిఆర్‌టియు టిఎస్ మంథని శాఖ అధ్యక్షుడు రఘుబాబు, ప్రధానకార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా శాఖ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వపాఠశాలల్లోని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1-9-2004 తరువాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ పెన్షన్ విధానం తీవ్రనష్టాన్ని కల్గిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్ ఆధ్వర్యంలో మండల జిల్లా నాయకులు తాహసీల్దార్ బండి ప్రకాశ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, కుమార్, జిల్లా నాయకులు సూర్యప్రకాశ్, శ్రీనివాస్, ఉమమహేశ్, సతీష్, కుమారస్వామి, నిజాముద్దీన్, హన్మంతరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉనికి కాపాడుకోవడం కోసమే బిజెపి ప్రయత్నాలు

## కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు పథకాలు అమలు చేసింది ఏమిలేదు
## రాజాసింగ్‌ను రాష్ట్ర బహిష్కరణ చేయాలి
## తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం



పెగడపల్లి - ప్రభాతవార్త :

బిజెపి పార్టీ రాష్ట్రంలో ఉనికి కాపాడుకోవడం కోసమే ప్రయత్నాలు చేస్తుందని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం పేర్కొన్నారు. పెగడపల్లిలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్రంలో ఉనికి కాపాడుకోవడం కోసమే ప్రయత్నాలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో గెలిసే అవకాశాలు లేవని విమర్శించారు. బిజెపి కేంద్రంలో అధికారం వచ్చిన ఎనిమిది సంవత్సరాల నుండి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు పథకాలు అమలు చేసింది ఏమి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్ ధరలు పెంచి నిత్యవసర వస్తువులు కోనే పరిస్థితి లేకుండా చేసిందన్నారు. జీఎస్టీ ద్వారా మధ్య తరగతి కుటుంబాలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంలో బిజెపి అధికారంలోకి రాకముందు అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు ఉద్యోగాల భర్తీ ఎక్కడికి పొయిందని విమర్శించారు. భారతదేశంలో నూటికి 90 శాతం హిందువులే ఉన్నారని పెంచిన ధరలచే హిందువులపై భారం పడు తుందన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లేక మునుపే భూమి సృషించినప్పుడే భారతదేశంలో హిందువులు ఉన్నారన్నారు. హిందువు కాక వేరే ఎజెండా బిజెపి పార్టీ దగ్గర ఏమైనా ఉందా అని విమ ర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అణగారిన వర్గాలను అవమాన పరుస్తున్నారని, రిజర్వేషన్ అమలులో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తున్నా రన్నారు. విద్యుత్ చట్టాలతో దేశ రైతుల నడ్డి విరుస్తున్నారని, వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడితే రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వాలు కులా గొట్టాలని ఈడి, ఐటి దాడులు చేయిస్తూ ప్రజా ప్రతి నిధులను బెదిరి స్తున్నారన్నారు. బిజెపి పది రాష్ట్రాలలో సరైన మెజార్టీ రాకున్నా ప్రభు త్వాలను కూలగొట్టి పరిపాలన చేస్తున్నారు. ప్రభుత్వాలు ఏవైనా మతచిచ్చు పెట్టవద్దని కోరారు. రాజాసింగ్‌ను రాష్ట్ర బహిష్కరణ చేయాలని, శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. గిరిజన, బిసి బంధును ఆయా కులాలలో ఉన్న పేదలను గుర్తించి వారికి అందించాలన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పీఆర్‌టియూటీఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సుల్తానాబాద్ మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి భద్రతను చేకూరుస్తూ సీపీఎస్ ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరుకుంటూ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు మిట్టపల్లి యుగంధర్, ప్రధాన కార్యదర్శి వై మహేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి లచ్చయ్య,జిల్లా ఉపాధ్యక్షులు సురేశ్, రాష్ట్ర కార్యదర్శి రఘునందన్, రవీందర్, రాజేంద్రప్రసాద్, కుమరస్వామి, కవిత, సీమా బేగం లు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమావేశం

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



ఆల్ ఇండియా అంబేద్కర్ కరీంనగర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండలం సమావేశం మండలంలోని నల్లగొండ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా మండల కమిటీలను నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా వంతడ్పుల సంపత్, మాతంగి లక్ష్మణ్, కవ్వంపల్లి పద్మ లను నియమించారు. అలాగే తిమ్మాపూర్ మండల ఆడ్ హాక్ కమిటీని నియమించారు. కమిటీ సభ్యులుగా ఎల్కపెల్లి తిరుపతి, పార్వంది జలపతి, ఖమ్మం కృష్ణ, కోయడ మురళి, బొగ్ర రవీందర్, దుర్గం రాజమల్లయ్యలను నియమించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సొంబారు కొమురయ్య మాట్లాడుతూ..దేశ రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్క దళితుడు కృషి చేయాలన్నారు. అలాగే దళితులపై జరుగుతున్న అక్రమాలపై, అన్యాయాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సభ్యులందరూ గ్రామ గ్రామాన తిరుగుతూ మండలంలోని 23గ్రామాలలో కమిటీలను నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మేడి మహేష్, కాల్వ రామచంద్రం, లత్‌శ్రీ, మొగురం రమేష్, మండలంలోని అన్ని గ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన తేజస్విని కళాశాల విద్యార్థులు

గంగాధర,ప్రభాతవార్త

ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో గంగాధర మండలానికి చెందిన తేజస్విని కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల చైర్మన్ బీటీ ప్రతాపరావు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఇంప్రూమెంటులో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎన్ శ్రీజా 464,డి.మేఘన 462,పి. సాయి బార్గవ్ 456 మార్కులు సాధించగా బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను ఆర్.పూజిత 434 మార్కులు,సిఇసి విభాగంలో 500గాను సౌమ్య 479,వైష్ణవి 477మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించినందుకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌రెడ్డి,అధ్యాపకబృందం ప్రత్యేకంగా అభినందించారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మార్వోకు మెమోరాండం

కొడిమ్యాల ప్రభాతవార్త:



పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర జిల్లా శాఖ పిలుపు మేరకు ప్రభుత్వ ఉద్యోగ, ఉపా ధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ రద్దు చేయా లని బుధవారం కొడిమ్యాల మండలంలోని సుమారు 100 మంది ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలిపారు. సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ కొడిమ్యాల మండల శాఖ తరుపున డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులు నాంపెల్లి రాజేశం మాట్లాడుతూ ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి సిపిఎస్‌ను కోరుకోవడం లేదని, (ఓపిఎస్) పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముల్కశ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయురాలు వినోద నవాపేట్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు వరం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని సాతారాం గ్రామానికి చెందిన ఉప్పు గంగరాజం కొద్దిరోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంతో మృతి చెందగా గురువారం మృతుని భార్య సాయమ్మకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రూ.4లక్షల 50వేల చెక్కును ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు రాజేష్, గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చా చిన్నరాజం, కొప్పుర నడ్పి హనుమంతు, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, దామరాజ్‌పల్లి సర్పంచ్ మైదాస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఇంప్రూమెంట్‌లో సహస్ర కాలేజి విజయకేతనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ఇంటర్ ఇంప్రూమెంట్ పలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సహస్ర జూనియర్ కాలేజి విద్యార్థులు స్టేట్ ర్యాంకులను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం విడుదలైన ఇంటర్ పలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసి బింగి అక్షయ 467,బైపిసిలో నల్ల అక్షయ 434, సీఈసి 474 మార్కులు సాధించారని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.

## మట్టి గణపతి ప్రతిమల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని వినాయక చవితి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీటి పొల్యూషన్‌కి కారణమవుతున్న పిఒపి కలర్ విగ్రహాలను భక్తులు నిషేదించి మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, చొప్పదండి మండల యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కనుమల్ల రాజశేఖర్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుగ్గిరం రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు మావురం రాములు, బొడిగె తిరుపతి, పవన్ ఎలిగేటి సురేష్ పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజించాలి

### - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ తయారు చేయించిన మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ మట్టి వినాయక విగ్రహాల తయారీలో చొరవ తీసుకోవడం శుభ పరిణామమని అన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రభుత్వ కళాశాలలో ప్రవేటు దీటుగా అత్యధిక మార్కులు సాధించాడం జరుగుతుందని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయరఘునందన్ అన్నారు. గురువారం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి,విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మార్కులు సాధించడం జరిగిందన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యాను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి,తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు బుర్ర వెంకటేశం, కనకయ్య, విష్ణు ప్రసాద్,నవీన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి

**-ఎంపిపి జాజాల భీమేశ్వరి**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటామని అందుకే ప్రతి ఒక్కరూ తప్పక పరిశుభ్రతను పాటించాలని ఎంపిపి జాజాల భీమేశ్వరి తెలిపారు. గురువారం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా ఇంటింటికి అధికారులు, ప్రజాప్రతినిధులు తిరుగుతూ మరుగుదొడ్డి, ఇంకుడుగుంతల పనితీరు పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిఎల్‌పిఒ శ్రీనివాస్, సర్పంచ్ గుంటి లక్ష్మీదేవయ్య, నాయకులు జగన్‌రావు పాల్గొన్నారు.

## చింతలపేటలో న్యాయ విజ్ఞాన సదస్సు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని చింతలపేట గ్రామంలో న్యాయవిజ్ఞాన సదస్సు ను మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం ఆధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిఫ్ జడ్జి వినిల్‌కుమార్ హాజరై మాట్లాడుతూ వరకట్నం కేసులు పెండింగ్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, భూతగాదాల కేసుల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. వృద్ధులకు సంబంధించిన కొడుకులుగాని, కూతుర్లు గాని సరిగా చూసుకోపోతే కోర్టు దగ్గరికి వస్తే పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెల్ముల రాంబాబు, గోపి, వెంకటనర్సయ్య, రాజ్‌మహ్మద్, సురక్ష శ్రీనివాస్, సత్యం, సుధాకర్, నర్సయ్య, సర్పంచ్ , ఎంపిటిసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు సర్కారు కానుక కళ్యాణలక్ష్మి

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**


రామడుగు, ప్రభాతవార్త:



పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాలు కొండంత ఆసరా నిలుస్తున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 63 మంది లబ్దిదారులకు 63 లక్షల పై చిలుకు విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని, 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేదవాళ్ళ అప్పు చేసి పెళ్లి చేసేవారని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి 1.16 లక్షల రూపాయలను ఆడబిడ్డలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కవిత, పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి మారుకొండ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, వెంకట్‌రెడ్డి, ఎంపిడివో రాజీవ్ మల్హోత్రా, తహసీల్దార్ రాజ్‌కుమార్, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆసరా పింఛన్ల గడువును పెంచాలని ఎంపిడివోకు వినతి

రామడుగు, ప్రభాతవార్త:



ఆసరా పింఛన్ల ఆన్‌లైన్ గడువును మరికొన్ని రోజులు పెంచాలని కోరుతూ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో రాజీవ్ మల్హోత్రాకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పథకం కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు దరఖాస్తు చేసుకున్న కొందరికే మంజూరు అయ్యాయని, అర్హులైన మిగతావారికి కూడా మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మన్నె సహృదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్‌రెడ్డి, అక్షయ్ కుమార్, సాగర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఆర్హునికి ఆసరా పెన్షన్ అందించాలి

**తాటిపల్లి లింక్ కాలువ పనులు త్వరగా పూర్తిచేయాలి జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం 57 సంవత్సరాలు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు, ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కోరారు. పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గురువారం మాట్లాడుతూ అర్హత ఉన్న 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి, బీడి కార్మికులకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాలపల్లి వరద కాలువ నుండి తాటిపల్లి ఎస్సారెస్పీ లింక్ కాలువ పనులు మధ్యలో ఆపేసారని, ఆపివేసిన పనులకు ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని, లేనిచో 15 రోజులలో పని మొదలు కాక పోతే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రైతుల తరుపున పోరాటం చేస్తామన్నారు. కాళేశ్వరం లింక్-2 లో భాగంగా దేవికొండలో నిర్మిస్తున్న రిజార్వాయర్ ద్వారా ఈ ప్రాంత రైతులకు ఏమి ప్రయోజనం లేదన్నారు. రూ.లక్ష లోపు ఉన్న రైతుల రుణాలను తక్షణమే ఏక కాలంలో ప్రభుత్వం రుణ మాఫీ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు నంది మల్లారెడ్డి, తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయ భాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, అధికార ప్రతినిధి పూసాల తిరుపతి, నాయకులు పురుషోత్తం, అనిల్‌గౌడ్, పటేల్ సత్యనారయణ రెడ్డి, చాట్ల ప్రశాంత్, తోట మల్లేశం, సుంకరి రవి, లక్ష్మీనారయణ, వడ్లూరి ప్రవీణ్, ములా రాంరెడ్డి, బొమ్మగోని జితేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, నిచ్చిత్ రెడ్డి పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్‌టియుఎస్ నిరసన

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని పిఆర్‌యుటిఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నల్లబ్యాడ్జీలు ధరించి సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సిపిఎస్ వద్దు-ఒపిఎస్ ముద్దుఅని, ఢిల్లీలో కాని గల్లీలో కానీ...ఎప్పుడైనా ఎక్కడైనా...సిపిఎస్ అంతం...పిఆర్‌యుటిఎస్ పంతం అని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారినా జిఒను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి అనేక మార్లు తెలియజేశామని రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం కాబట్టి వచ్చే దసరా పండగ సందర్భంగాపాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులలో చిరునవ్వు ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిన్నయ్య, కార్యదర్శులు నరే oద్ర, జయప్రద, కార్యదర్శులు నాగేష్‌రెడ్డి, ప్రమీల, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ర్యాలీగా వెళ్ళి మండల తహసీల్దార్ ఆఫీస్‌లో మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, చంద్రప్రకాష్, రాధ, హరినాథ్, దామోధర్, అజీమ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ మండ లాధ్యక్షుడు దస్తారి శివకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఖాదీర్, శ్రీధర్, వేణు, గంగమణి, ఆశోక్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, రమేష్, జగన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలోని కిడ్స్‌పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన టీచర్

**- యాజమాన్యంపైన చర్యలకోసం తల్లిదండ్రుల ఫిర్యాదు**

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రేష్ఠ కిడ్స్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న కొలని రితీష్‌ను ఆకారణంగా చితకబాదిన టీచర్‌తో పాటు యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు విద్యార్థి తండ్రి కొలని రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా గతంలో పలుపర్యాయాలు టీచర్లు తమ కుమారున్ని చితకబాదటంతో ఆరోగ్యం క్షీణిస్తే యాజమాన్యం తప్పు ఒప్పుకున్న కారణంగా విషయాన్ని వదిలేయటం జరిగిందని ఆయన తెలిపారు. మంగళవారం రోజు మళ్లీ ఏదో ఒక విషయమై తమ కుమారున్ని పాఠశాల టీచర్‌తో పాటు కరస్పాండెంట్ క్రాంతికుమార్ ఆకారణంగా చితకబాదటంతో శరీరంపైన వాతలు వచ్చాయని దీనిపైన యాజమాన్యంను ప్రశ్నించగా దురుసుగా మాట్లాడుతూ పాఠశాల వాట్సప్ గ్రూపునుండి రిమూవ్ చేసి అవమానించారని ఆయన పేర్కొన్నారు. కాగా తమ కుమారున్ని చితకబాదిన సంఘటనపైన సదరు టీచర్‌తో పాటు పాఠశాల కరస్పాండెంట్ క్రాంతికుమార్‌పైన తగుచర్యలు తీసుకుని పాఠశాల అనుమతులపైన విచారణ యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అట్టి టీచర్‌ను తొలగించి క్రిమినల్ చర్యలకు ఆదేశిస్తూ పాఠశాలను సీజ్ చేయయాలని ఆదేశాలు జారీచేయాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు.

## ఉద్యోగులకు పెన్షన్ ప్రాథమిక హక్కు

**-టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిటి రాజు**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఉద్యోగుగకుల పెన్షన్ బిక్ష కాదని, ప్రాథమిక హక్కని టీఎస్ యూటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు జంగిటి రాజు అన్నారు. గురువారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో యూసీస్పీసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కొత్త పెన్షన్ విధానం ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, జ్ఞానేందర్, సంతోష్, సుభాష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నాగభూషణం, దేవరాజు, రవి, పద్మ, రజితలు ఉన్నారు.

## సిపిఐ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం


పెద్దపల్లి, ప్రభాతవార్త:



రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు జరిగే సిపిఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 800 మంది ప్రతినిధులు, ప్రత్యామ్నాయ ప్రతినిధులు, పార్టీకి జీవితాలను అంకితం చేసిన పోరాట యోధులు, ప్రత్యేక ఆహ్వానితులు, వాలంటీర్లు నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహాసభలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ముఖ్య అతిధులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు బినయ్ విశ్వ (ఎంపి), అతుల్ కుమార్ అంజన్, జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణలు పాల్గొంటారని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, సాధించిన ప్రగతి, ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేసే విధంగా భవిష్యత్ కార్యచరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్, మండల పార్టీ కార్యదర్శి పెరక సతీష్, బండారి సదానందం, బొద్దుల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి మానస్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి ప్రేమ్, మాచర్ల శంకర్, అంజి, కలువల శంకర్, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## కేసీఆర్ బహిరంగ సభ డబ్బుల చిచ్చు గ్రామాల్లో డబ్బుల కోసం మహిళల పాట్లు

ఎలిగేడు,ప్రభాతవార్త :



29 న పెద్దపల్లిలో పర్యటించిన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు జనాలను తరలించే బాధ్యతలు మండల స్థాయిలో ప్రజాప్రతినిధులు అప్పజెప్పడంతో బహిరంగ సభకు జనాలను తరలించేందుకు ప్రజాప్రతి నిధులు నాయకులు నాన నాన తంటాలు పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లో జనాల్ని తరలించేందుకు ఒక్కొక్కరికి 200 రూపాయలు ఇస్తామని బహిరంగ సభ నిర్వహించి మూడు రోజులు గడుస్తున్న డబ్బులు ఇవ్వలేదని గ్రామాల్లో మహిళలు క్షేత్రస్థాయి నాయకులపై ఆగ్రహారం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది దేశంలోని ఏ రాష్ట్రంలో అమలుచేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు జనాలకు డబ్బులు ఇచ్చి తరలించడంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శల బాణాలు సంధిస్తున్నారు. జనాలను తరలించే సమయంలో ఉన్న శ్రద్ధ ,డబ్బులు ఇవ్వడంలో లేదని మహిళలు ఆగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ఆ నాయకులకు ఫోన్లు చేస్తే జవాబు ఇవ్వడం లేదని కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలే చెప్పడం కొస మెరుపు స్థానిక నాయకులను నమ్మక ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా జనాల తరలింపును పర్యవేక్షించాలని కొంతమంది టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. కేసీఆర్ బహిరంగ సభ గ్రామాల్లో డబ్బుల వివాదం ముదిరి నాయకుల మెడకు చుట్టుకునే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## వెల్డింగ్ షాపు నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని వెల్డింగ్ షాపు యాజమానుల సంఘం సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. అధ్యక్షులుగా ఎంఏ. నయీం, ఉపాధ్యక్షులుగా గుండోజి రవి, ప్రధాన కార్యదర్శిగా ఎంఏ.ఖలీం, జాయింట్ సెక్రటరీగా ఎండి.హసీం, కోశాధికారిగా ఎండి.ముబీన్, జాయింట్ కోశాధికారిగా రాజేందర్, కార్యవర్గ సభ్యులు మహ్మద్ అబ్దుల్ గఫూర్, షేక్ అరీఫ్, షేక్‌బాబు, గుండేటి వెంకటేష్, ఎండి.అయాజ్, ఎండి.షకీల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎంఏ.నయీం మాట్లాడుతూ వెల్డింగ్ యాజమానుల సంఘం నిర్ణయించిన రేట్లకు అందరూ సభ్యులు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అజీం, ఉమేర్, ధర్మేందర్, అఫ్రోజ్, ఫిరోజ్, జలాల్, చాంద్, సలావోద్దీన్, వెంకటేష్, నర్సయ్య, శ్రీను, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 10జిపిఎ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మోడల్ అందజేత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులతో చదువుపై మరింత అసక్తి పోందడం జరుగుతుందని డిఈవో రాధకిషన్ అన్నారు. గురువారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వెంకట్ పౌండేషన్ అధ్వర్యంలో గోల్డ్ మోడల్‌ను డిఈవో రాధకిషన్ అందజేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ దీటుగా విద్యాను అందించడం జరుగుతుందని, పాఠశాలలో దాతల సహాయంతో ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు రుపోందించు కోవడం జరుగుతుందని అన్నారు. వెంకట్ ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రోత్సహక బహుమతులు అందజేయడం అభినందనీయం అన్నారు. పాఠశాలకు కంప్యూటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిలు భాగ్యరేఖ, ఎస్ఎంసి చైర్మన్ కోడం శ్రీధర్, భూపాల్ రెడ్డి, ఎలగోండ రవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ఆదేశాల మేరకు గురువారం పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ టిఆర్టి మండల శాఖ ఆధ్వర్యంలో విధులకు హాజరై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ ఎలిగేడు తహసీల్దార్ నాగరాజమ్మకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని పునర్ పరిశీలించి ఉద్యోగులకు నష్టం చేసే విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వానికి తెలియజేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి బొల్లం ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ సభ్యుడు జడల సత్యనారాయణ, పల్లెల శ్రీధర్, జిల్లా కార్యదర్శి గిట్ల మహేందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ సభ్యుడు జడల సత్యనారాయణ, పుల్లెల శ్రీధర్, జిల్లా కార్యదర్శి గిట్ల మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌రావ్ లు ఉన్నారు.

## పాత పెన్షన్ పునరుద్దరణకై టీఆర్టీఎఫ్ నిరసన

కథలాపూర్, ప్రభాతవార్త



2004సెప్టెంబర్ 1నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేసినందున ఈ సెప్టెంబర్ 1తేదిని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గంబీర్‌పూర్ నందు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ టీఆర్టీఎఫ్, ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరంతర పోరాట ఫలితంగా కుటుంబ పెన్షన్ మంజూరీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేతి సాయికృష్ణ, మహమ్మద్ సులేమాన్, కురుమెల్లి కరుణాకర్ పాల్గొన్నారు.

రాయికల్‌లో...

రాయికల్ : సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పీఆర్టీయూ టీఎస్ ఆద్వర్యంలో గురువారం ధర్నానిర్వహించారు. టీఆర్టీఎఫ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరిచి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం రమేష్‌గౌడ్, రాజగోపాల్, నర్సయ్య, రమేష్, అభయ్, సతీష్, గంగరాజు, మహేష్, రాజరెడ్డి, రాము, గంగారాజం, రవీందర్, హరికృష్ణ, చిన్నయ్య, రాజకిశోర్, రవీందర్, రాజయ్య, వెంకటయ్య, రవికుమార్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోది దిష్టి బోమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



గుజరాత్ రాష్ట్రంలో దళితులపై జరిగిన అవమానం పట్ల నరేంద్ర మోది దిష్టి బోమ్మను టిఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షుడు సంకపాటి మనోజ్ అధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చైరస్తాలో దహనం చేశారు. ఈ సందర్బంగా మనోజ్ మాట్లాడుతూ 75వ వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఈ దేశంలో దళితులపై అవమానాలు, దాడులు జరుగుతునే ఉన్నాయని అన్నారు. అంబేద్కర్ అశయాలకు తుట్లు పొడుస్తుందని అరోపించారు. గుజరాత్ రాష్ట్రంలో దళితులపై వర్ణ వివక్ష పోలేదన్నారు. బాపూజి కలలు కన్న సోంత రాష్ట్రంలో జరగడం సిగ్గు చేటు అని అన్నారు. బిజేపి నాయకులు దేశానికి ముప్పు పొంచి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్, మునీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు ప్రభుత్వాల భాద్యత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిపిఎస్ రద్దు ప్రభుత్వం భద్యత అని ఉపాద్యాయి సంఘల నాయకులు అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలల ఉపాద్యాయిలు మధ్యహ్న భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఉద్యోగుల జీవితాల్లో అడుకుంటున్నాయని ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి పాత పెన్షన్ విధానాన్ని పాతర వేశారని ఆరోపించారు. దేశంలోని చత్తిస్‌ఘడ్, త్రిపుర, రాజస్దాన్ రాష్ట్రలలో సిపిఎస్ రద్దు చేసిందని తెలిపారు. అదేతరహాలో తెలంగాణలో రద్దు చేయాలని అన్నారు. సాయంత్రం యుపిఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా నుండి అర్డివో కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ శంకర్‌గౌడ్, పాతూరి మహేందర్, లకావత్ మోతిలాల్, మల్లారపు పురుషోత్తం, కుమ్మరి మల్లేశం, విజయ్, లాల శ్రీనివాస్, బుర్ర కృష్ణ, దేవత ప్రభకర్, వాసాల హరిప్రసాద్, గోపాల్ రెడ్డి, రమేష్, అంబటి రమేష్, నరేందర్, తిరుపతి, జగిత్యాల శ్రీనివాస్, రాంబాబు, దోర్నాల భూపాల్ రెడ్డి, సతీష్ బాబు, రాధారాణి, జయంతి, దేహి, లక్ష్మిబాయి, విమోచన, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలో బుధవారం వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలో్ల గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఆయా మండపాల్లో శోభాయామానంగా ముస్తాబు చేశారు. స్థానిక ఎమె ్మల్యే కార్యాలయంలో, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కుల, యువజన సంఘాల సభ్యులతో పాటూ పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడితే చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వాణిజ్య, వ్యాపారస్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే చర్యలు తీసు కుంటామని మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ అన్నారు. పట్టణం లోని కిరాణ దుకాణాలు, బట్టల షాపులు, బేకరీలో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక దాడులు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటూ జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్ ఎన్విర్మామెంట్ ఇంజనీర్ మహేష్‌లు పాల్గొన్నారు.

## వర్షం బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### - కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త :



బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం నేపథ్యంలో చందుర్తి మండలం జోగాపూర్ అనుబంధ గ్రామమైన గుడిపేట, జోగాపూర్ గ్రామంలో ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా బాధిత కుటుంబాలను గురువారం రోజున వేములవాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు. వర్షానికి కూలిన ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన వర్షానికి ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా పంట నష్టపోయిన రైతులను కూడా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గాయపడిన వారికి ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని కోరారు. నిరాశ్రయులైన వారికి తక్షణ సహాయం కింద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఆది శ్రీనివాస్ సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, ఉపసర్పంచి గంట మల్లేశం, కోఆప్షన్ సభ్యులు మ్యాకల పర్శరాములు, సింగిల్విండో డైరెక్టర్ నాగం శ్రీనివాస్, నాయకులు మ్యాదరి మనోహర్, వరికెల ముకుందం, చింతం శంకర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జోగాపూర్‌లో వర్షం భీభత్సం

### - బాధితులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం జోగాపూర్, గుడిపేట గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి సుమారు 60 ఇండ్లు నేలమట్టం కాగా నష్టం విషయాన్ని జోగాపూర్ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలని తహసీల్దార్ మజీద్‌ను కోరగా గురువారం రెవెన్యూ బృందం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య సర్పంచ్ మ్యాకల పర్శరాముతో కలిసి పరిశీలించారు. ఇండ్లు కూలిపోయిన బాధితుల వివరాలను సేకరించి బాధితులకు నష్టపరిహారం తొందరలోనే అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అప్పటికప్పుడే కురిసిన భారీ వర్షాలకు ఇంటి పైకప్పులు నేలమట్టం కాగా ఇంట్లోని బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు పాడైపోయాయని బాధితులు ఆవేదన వెలిబుచ్చగా వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

హుజూరాబాద్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :



ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న సిపిఆర్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతున్నందువల్ల ఆ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియు హుజూరాబాద్ మండల అధ్యక్షులు మాధవరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. ఉద్యోగుల ప్రయోజనార్థం ప్రభుత్వం పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు. కాగా మండలంలోని పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కోమల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ భాగ్యరేఖ, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శివారెడ్డి, మహిళ కార్యదర్శి రాధారాణి, అసియా, భాగ్యలక్ష్మి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ పాలసీలకు జీఎస్టీని రద్దు చేయాలి

### - నల్ల బ్యాడ్జీలతో ఎల్ఐసి ఏజెంట్‌లు నిరసన

హుజూరాబాద్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :



ప్రజలు భీమా కోసం చేసుకున్న ఇన్సూరెన్స్ పాలసీలపై ప్రభుత్వం వేసిన జీఎస్టిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ గురువారం హుజూరాబాద్ ఎల్ఐసి కార్యాలయం ముందు ఏజెంట్ వల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భీమా రంగంలో అగ్రగామిగా ఉన్న ఎల్ఐసి క్రమక్రమంగా ప్రైవేట్‌పరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలను మానుకోవాలని అన్నారు. పాలసీదారులకు ఇచ్చే బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల పిల్లలకు ఎడ్యూకేషన్ లోన్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డైరెక్ట్ ఏజెంట్ల బెనిఫిట్లు పెంచాలని, హౌజింగ్ లోన్‌లపై వడ్డీ రాయితీని కొనసాగించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమం ఈ నెల 30 వరకు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ల సంఘం అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ఎలగందుల వెంకటేశ్వర్లు, రమేష్, నరసింహారెడ్డి, రవీందర్, సాంబశివారెడ్డి, సదానందం, కుమారస్వామి, రవి, మురళీధర్, సమ్మయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కెల్విన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత శిబిరం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండలంలోని మద్దికుంట గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో గురువారం సీఎస్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ కెల్విన్ హాస్పిటల్ వారు ఉచితంగా వైద్యశిభిరం నిర్వహించారు. ఉచిత వైద్యశిభిరంలో 200మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తూరి పద్మజగన్‌గౌడ్, ఉపసర్పంచ్ బుర్ర శ్రీధర్‌గౌడ్, కెల్విన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సురేష్‌కుమార్‌చింత, డా.ఇప్ప రాహుల్, డా.మేవిష్, మార్కెటింగ్ మేనేజర్ ఎడవెల్లి అనిల్‌కుమార్, పీఆర్‌ఓ బుర్ర శ్రీకాంత్‌గౌడ్, కెల్విన్ హాస్పిటల్స్ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ సాగర్

మానకొండూర్, ప్రభాతవార్త:



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ సాగర్ పిలుపునిచ్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ మానకొండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ ను సిరికొండ సాగర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ సాగర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు మొదటిసారిగా ఉదమాల పురిటిగడ్డ కరీంగర్ జిల్లాలో ఈనెల 14, 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటినుండి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రతిఏటా కోతలు వేస్తూ విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని అన్నారు. ఏఒక్క విద్యార్థి కూడా సకాలంలో స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్ రావడంలేదని ఆరోపించారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కేవలం నెలకు రూ.1500 మెస్ కాస్మోటింగ్ చార్జీలు ఇస్తున్నారని దీంతో విద్యార్థులకు ఏవిధంగా పౌష్టికాహారం అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభ సందర్భంగా ప్రతి విద్యార్థికి నెలకి 3000రూపాయల మెస్ కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేమబోతున్నామన్నారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకువచ్చేంత వరకు పోరాటాలకు సన్నద్ధమవ్వాలన్నారు. ఈమహాసభలో విద్యార్థులు, మేధావులు, ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్యాక్రమంలోమండల అధ్యక్షుడు అభినయ్, ఉపాధ్యక్షుడు గణేష్, నాయకులు రాకేష్, శివ, లాస్య, శివాణి, అనూష, ఇంద్రజ, కిరణ్మయి, వర్షిణి పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

యుపిఎస్‌సి పిలుపు మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ మధ్యాన్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ ఇల్లందకుంట మండల ప్రధాన కార్యదర్శి సార్ల సంపత్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, సిపిఎస్ విధానం ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నష్టదాయకంగా ఉన్నదని, కావున తక్షణమే ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.వీరస్వామి, జి.వెంకట్రాజం, ఎమ్.సమ్మిరెడ్డి, జి.పద్మ, బి.మారుతి, కె.సత్యం, కె.శంకర్, పి.స్వామి, జి.అన్నపూర్ణ, కె.మల్లయ్య, కె.నాగరాజు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఓబీసీ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ హుస్నాబాద్ బ్రాంచ్ అధ్యక్షుని ఎన్నిక

### ఎన్నికైన ఆకూనూరి భాస్కర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



హుస్నాబాద్ బ్రాంచ్ ఎల్ఐసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆకూనూరి భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కరీంనగర్ డివిజన్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ రవీందర్, ప్రధాన కార్యదర్శి జి సత్తయ్యలు తెలిపారు. హుస్నాబాద్ బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వీరు మాట్లాడుతూ బీసీలు ఇప్పటి వరకు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడే ఉన్నారని, గత ప్రభుత్వాలు ఎన్‌సీబీసీకి రాజ్యాంగ హోదా లేకుండా చేశాయన్నారు. 2021 సంవత్సరంలో మోడీ ప్రభుత్వం దాన్ని చట్టబద్ధం చేస్తూ రాజ్యాంగ రక్షణ హోదా కల్పించారు. రిజర్వేషన్లు అమలు జరుగుతున్న తీరును, వాటి ద్వారా మనం పూర్తిగా ఏ విధమైన ప్రయోజనాలను పొందాలో తగు సూచనలు, వాటిని పొందటానికి ఓబీసీ ఆర్గనైజేషన్ తమ వంతుగా కృషి చేస్తుందని, అలాగే రిజర్వేషన్లపై సరిగా అవగాహన లేక మన రిజర్వేషన్లను మనం సరిగా ఉపయోగించు కోలేకపో తున్నామని అభిప్రాయపడ్డారు. ్ల కలిగే లాభాలు, మన తరువాతి జనరేషన్ ఎలా ఉపయోగించుకోవాలో వివరంగా తెలియజేశారు. ఓబీసీ సభ్యులు తమ బాధలను అవసరాలను చెప్పుకునేందుకు ప్రతి ఆఫీస్ ఒక లైజర్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని, ఓబీసీ ఉద్యోగులు ఎలాంటి వివక్షతను ఎదుర్కోకూడదనే సదుద్దేశంతో వీరిని నియమించారని అన్నారు. కమిటీలో ఓబీసీ గౌరవ అధ్యక్షులుగా ఎస్ రమేష్, ఉపాధ్యక్షులుగా టి శేషగిరి స్వామి, కార్యదర్శిగా పి గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా బి రాజేష్‌కుమార్, జి రమేష్, ట్రెజరర్‌గా వెంకట్రాజం, ఈసీ మెంబర్లుగా టి రాము, బి రవికుమార్, వి కిషన్‌లను ఎన్నుకోగా జోనల్ రిప్రజెంటిటీగా ఎస్ అశోక్‌కుమార్, డివిజనల్ రిప్రజెంటిటీగా జి లక్ష్మణాచారిని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఇట్టి నియామకపు పత్రాన్ని బ్రాంచీ మేనేజర్ రవీందర్‌కు అందజేశారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



**చందుర్తి, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో గురువారం ఉదయం 11 గంటల నుండి 11-30 నిమిషాల వరకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ధ్యేయంగా విద్యార్థులతో పాటు విద్యావంతులు, ప్రజల భాగస్వామ్యంతో సామూహిక పుస్తక అభ్యసన కార్యక్రమం రూమ్ టు రీడ్ జిల్లా కోఆర్డినేటర్ సా క్రుబాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ సాక్రుబాయి మాట్లాడుతూ అభ్యాసం ఒక వయస్సు వారికి మాత్రమే కాకుండా ఒక ప్రాంతం వారికి మాత్రమే కాకుండా అందరికీ జీవితాంతం నిరంతర పుస్తక పఠనం, అభ్యాసం, అత్యంత ఆవశ్యకమని, జీవితానికి అభ్యాసం ముడిపడి ఉన్న ప్రక్రియని, ప్రతిదినం అన్ని రకాల వయస్సుల వారు గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడం ద్వారా వ్యక్తిగతంగా తమకే కాకుండా తమ కుటుంబ సభ్యులకు, పిల్లలకు కథల రూపంలో గానీ, చర్చల ద్వారా గానీ అనేక విషయాలు నేర్పడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని, భాష, సాహిత్యం, సాంస్కృతిక చైతన్యం పరిమళించడానికి దారులు చూపేవి గ్రంథాలయాలు అని, గ్రంథాలయాలు భావితరాలకు చరిత్ర అందించే వేదికలుగా నిలుస్తాయని, పుస్తక పఠనం జీవితానికి నాణ్యతను జోడిస్తుందని, బాల్యం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే ఆదో మేధా కార్యకలాపంగా రూపొందుతుందని, మూఢాచారులను పారద్రోలి ప్రజల్లో చైతన్యం నింపడానికి ఒకప్పుడు గ్రంథాలయాలు ఉద్యమాలు నడిచాయని, అవే భారత స్వాతంత్ర పోరాటంలో ప్రజలకు సమాచారం చేరవేయడానికి ఉద్యమ స్ఫూర్తిని రగిలించడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని, జ్ఞాన సముపార్జనకు విద్యాలయాల్లోని గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అందుకే గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, జ్ఞాన మందిరాలని అంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యావంతులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వెంట బిహార్‌కు మాజీ మేయర్ రవీందర్‌సింగ్





**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌కు మరోసారి సీఎం కెసిఆర్ వెంట వెళ్లే అవకాశం వచ్చింది. దేశం కోసం గాల్వన్ సంఘటనలో అమరులైన కుటుంబాలకు మనోధైర్యంతో పాటు బిహార్ వలస కూలీలు సికింద్రాబాద్‌లో ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడానికి బుధవారం బీహార్ రాష్ట్రానికి వెళ్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌ను కూడా వెంట తీసుకెళ్లారు. కరీంనగర్ నగరంలో వినాయక చవితి సంధర్బంగా వివిధ ఏర్పాట్లలో ఉన్న సర్దార్‌కు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కెసిఆర్ వెంట బీహార్ పర్యటనకు రావాల్సిందిగా సమాచారం అందించడంతో రవీందర్‌సింగ్ మంగళవారమే ప్రగతిభవన్‌కు వెళ్లారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ మధ్యనే ఢిల్లీ పర్యటనకు సర్దార్‌ను తీసుకెళ్లగా తాజాగా బీహార్ రాష్ట్ర పర్యటనకు కూడా తీసుకెళ్లడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చర్చనీయాంశం కాగా టిఆర్ఎస్ శ్రేణుల్లో ఒకింత ఆసక్తి, ఉత్కంఠ రేపుతోంది.

# సింగరేణి ఆర్జీ 1లో 114శాతం బొగ్గు ఉత్పత్తి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1లో ఆగస్టు మాసానికి 12వేల టన్నులకు గాను 13,067 టన్నులతో 114శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జిఎం కల్వల నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 1.70లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 2,05,529 క్యూబిక్ మీటర్లతో 121శాతం ఓబిని సాధించినట్లు తెలిపారు. అనుకున్న లక్ష్యాలకు మించి ఓబి తొలగించినట్లు తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి పుంజుకుంటుందని అన్నారు. జిడికె 1 సిహెచ్‌పి ద్వారా రోజుకు రెండు రేకుల ద్వారా బొగ్గు రవాణా అవుతుందని చెప్పారు. రక్షణకు సంబంధించిన భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ మైన్‌లో ప్రణాళికబద్ధంగా తనిఖీలు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సిఅండ్ఎండి వీడియో కాన్ఫరెన్స్**

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జిఎంలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, మెరుగైన రక్షణ చర్యలకు ప్రణాళికలు, కార్మికుల ఆరోగ్యం, సంక్షేమంకు సంబంధించిన పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 1 నుంచి జిఎం కల్వల నారాయణ, జిఎం క్వాలిటీ ఆర్జీ రీజియన్ కెవి రావు, జిడికె 5 ఓసి ప్రాజెక్ట్ అధికారి కె.చంద్రశేఖర్, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, డిజిఎం క్వాలిటీ సలీం, సిఎస్‌పి ఎస్ఈ దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీగా నరేందర్




**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు (జేడి)గా డాక్టర్ బండారి నరేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో పశుసంవర్ధకశాఖలో విధులు నిర్వహించి జేడీగా పదోన్నతి పొందారు. 2019 సంవత్సరంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది కరీంనగర్‌లో రాష్ట్ర స్థాయి ఘనీకృత ఆబోతుల వీర్య సేకరణ కేంద్రం లో నియమితులయ్యారు. గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో పశుసంవర్ధకశాఖ డిడిగా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించి పూర్తిస్థాయి సంయుక్త సంచాలకులుగా పదోన్నతి పొంది నియమింపబడ్డారు.

# రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు

## - జిల్లా కలెక్టర్ పేరిట మళ్లీ నకిలీ వాట్సాప్ ఖాతా

## - జిల్లాలోని అధికారులకు మెసెజ్‌లు - వెంటనే అప్రమత్తమైన అధికారులు




**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. జిల్లా ఉన్నాతాధికారుల పేరిట నకిలీ వాట్సాప్ ఖాతాలను తెరిచి అధికారులకు సందేశాలు, డబ్బులు ఇవ్వాలని పంపిస్తున్నారు. ప్రజలకు ఎక్కువగా సంబందాలు ఉండే అధికారులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు వల వేస్తున్నారు. కరంట్ బిల్లులు, ఫోన్ బిల్లులు చెల్లించాలంటూ నకిలీ లింక్‌లు పంపి మోసం చేస్తున్నారు. ఆ లింక్‌లపై క్లిక్ చేస్తే ఖాతాల్లో ఉన్నదంత ఊడ్చుకుపోతున్నారు. వాట్సాప్‌తో అయితే అందరు నమ్ముతారనే ఉద్దేశ్యంతో మోసం చేస్తూ అర్జంట్ ఉందంటూ డబ్బులు పంపాలని బ్యాంక్ ఖాతానంబర్ కూడ ఇస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేరిట మళ్ళీ నకిలీ వాట్సాప్‌ను సైబర్ నేరగాళ్ళు తెరిచారు. కలెక్టర్ నకిలీ వాట్సాప్ ఖాతాను సృష్టించిన సైబర్ కేటుగాళ్లు పలువురు జిల్లా అధికారులకు సందేశాలు పంపిసు _న్నారు. పలువురు జిల్లా అధికారులకు గురువారం వాట్సాప్ నంబర్ 234 812 456 2622 ద్వారా మెసెజ్‌లు పంపారు. ఇటీవలనే జిల్లా కలెక్టర్ పేరిట నకిలీ వాట్సాప్ తెరిచిన సైబర్ నేరగాళ్ల డబ్బులు పంపాలని మెసెజ్‌లు పెట్టారు. అ తరువాత కొద్ది రోజులకే జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రొఫైల్ ఫోటోతో నకిలీ ఇంస్టాగ్రామ్‌ను తెరవడం కలకలం రేపింది. డబ్బులు కావాలంటూ పలువురికి ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా మెసెజ్‌లు పంపారు. తిరిగి జిల్లా కలెక్టర్ పేరిట నకిలీ వాట్సాప్ తెరిచి డబ్బులు కావాలని మెసెజ్‌లు పంపడం జిల్లాలో కలకలం రేపుతోంది. ఇద్దరు జిల్లా అధికారుల పేర్లు, ఫోటోలు వాడుకుని నకిలీ ఖాతాలు తెరిచి సైబర్ నేరగాళ్ల అధికారులకు డబ్బులు పంపాలని మెసెజ్‌లు పంపడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది.

**మెసెజ్‌లకు ఎవరు స్పందించవద్దు...: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి** తన వాట్సాప్ పేరిట సైబర్ నేరగాళ్ల నకిలీ ఖాతాను తెరిచి మెసెజ్‌లు పంపుతున్నారని ఎవరు స్పందించవద్దని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రొఫైల్ ఫోటోతో కూడిన వాట్సాప్ నంబర్ 2348124562622 ద్వారా సైబర్ నేరగాళ్ల మళ్ళీ నకిలీ ఖాతా సృష్టించి డబ్బులు అడుగుతున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ ఫోటోతో కూడిన నకిలీ వాట్సాప్ ఖాతాతో ఎవరైనా జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులను డబ్బులు అడిగితే ఎవరు స్పందించవద్దని కోరారు.

# అల్ఫోర్స్ విద్యార్థికి చెస్‌పోటీలలో అత్యుత్తమ స్థానం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** నగరంలోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్ పాఠశాలకు చెందిన విధ్యార్థి తాటిపెల్లి విశాల్ (8వ) అంతర్జాతీయ స్థాయి చెస్ రేటింగ్‌లో అత్యుత్తమ ర్యాంకు సాధించినట్లు విధ్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధ్యార్థి విశాల్‌కు సన్మానించి అభినందనలు తెలిపారు. అల్ఫోర్స్ విధ్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఏకాగ్ర ఆల్ ఇండియా 1600 బిలో రేటింగ్ టోర్నమెంట్‌లో తాటిపల్లి విశాల్ జాతీయ స్థాయిలో 13 పాయింట్లను సాధించి 9వ స్థానంలో నిలిచాడని హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాలల్లో అమలులోకి వచ్చిన బయో మెట్రిక్




**పాలకుర్తి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సకాలంలో హాజరయ్యేందుకు గతంలో ప్రవేశ పెట్టిన బయో మెట్రిక్ విధానం తిరిగి శుక్రవారం నుంచి మళ్లీ అమలులోకి వచ్చింది. గత రెండు సంవత్సరాల నుంచి కరోనా కారణంగా ప్రభుత్వం బయో మెట్రిక్ విధానాన్ని నిలిపివేసింది. కరోనా తగ్గి తిరిగి పరిస్థితులు అనుకూలంగా మారడంతో బయో మెట్రిక్ పునరుద్ధరించారు. జిల్లాలో 361 ప్రాథమిక పాఠశాలలు, 83 ప్రాథమికోన్నత పాఠశాలలు, 105 ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలలన్నింటినిలో గురువారం బయో మెట్రిక్ విధానం అమలులోకి వచ్చింది. పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలనే ఉద్దేశ్యంతో 2018-19లో బయో మెట్రిక్ విధానాన్ని అమలులోకి తీసుకు వచ్చారు. పాఠశాలల వేళలకు ముందు, పాఠశాలలు పూర్తయిన తరువాత ఉపాధ్యాయులు బయో మెట్రిక్ యంత్రాలపై వేలి ముద్రలు వేయాల్సి ఉంటుంది. దీని ద్వారా హాజరు ఆన్‌లైన్‌లో నమోదు అవుతుంది. ఈ విధానం వల్ల ఉపాధ్యాయులు ఆలస్యంగా కాకుండా సకాలంలో పాఠశాలలకు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

# బల్దియాలో అవినీతికి అడ్డుకట్ట వేసిన కార్పొరేటర్లు

**- ఆగిపోయిన రూ.2కోట్ల 80లక్షల బిల్లులు**

**- చేయని పనులకు బిల్లులను సృష్టించిన కాంట్రాక్టర్లు ?**

**- ఏడాది కాలంగా ఆగిన ఏజెండా ఎలా ప్రత్యక్షం అయ్యింది ???**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్‌లో అవినీతికి అంతు లేకుండా పోయింది. అక్రమంగా బిల్లులను ఆమోదించుకునే ప్రక్రియను కార్పొరేటర్లు ఎందురు తిరగడం వలన పెద్ద అవినీతి తాత్కలికంగా ఆగిపోయింది. ఫలితంగా కార్పొరేషన్ ఆర్థిక నిధికి 2కోట్ల 80లక్షల రూపాయలు అక్రమదారుల జేబులోకి పోయినట్లు భావించినప్పటికీ మరోసారి ఆగిపోయింది. దాదాపుగా 2 సంవత్సరాల కాలం నుంచి ఈ వివాదస్పదమైన బిల్లులను కాజేయాలన్న అక్రమదారులకు అడ్డు తగులుతుంది. ఈ నెల 30వ తేదీ మంగళవారం జరిగిన కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశం రామగుండం బల్దియా చరిత్రలో నిలిచిపోతుంది. అసలు పనులు చేయకుండా ఏకంగా బిల్లులను సృష్టించిన ఆ కాంట్రాక్టర్లపై సమగ్రంగా విచారణ జరిపించి సదరు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి ప్రభుత్వ సొమ్ము అక్రమంగా దోపిడీ చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొందరు కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు రామగుండం నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు ఎదిగిన క్రమంలో ఇప్పటి వరకు 200 పైబడిన పేజీల ఏజెండా ఇప్పటి వరకు తయారు కాలేదు. ఈ సమావేశంలో 216 పేజీలతో ఎజెండా తయారు చేశారు. ఎజెండా తయారు చేయడంలో ప్రధానంగా మేయర్, కమీషనర్, అన్ని శాఖల అధిపతులతో చర్చించి ప్రజలకు అవసరమైన పనులు రూపొందించి ఫైల్ ఏర్పాటు చేసి సాంకేతికపరమైన సమస్యలు లేకుండా చూసి ఆప్రదేశంలో అభివృద్ధి పనుల ఆమోదం కోసం ఎజెండాలో సంబంధించిన పనులు పెడతారు. అసలు ఈ బిల్లులకు సంబంధించిన అంశాలను ఎజెండాలో పెట్టడానికి ఎవరు ఒత్తిడి తెస్తున్నారు అనేది ఇక్కడ ఆసక్తికరమైన ప్రశ్నగా చెప్పుకుంటున్నారు. విచిత్రమైన విషయం ఏమిటంటే ఈ ఎజెండాపై అభ్యంతరాన్ని విపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లు మాత్రమే కాకుండా స్వపక్షానికి చెందిన కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో అభ్యంతరం చెప్పడం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చర్చనీయాంశంగా మారింది. రామగుండం నగర పాలక సంస్థ అవినీతి వలయంలో కూరుకుపోయింది. గుట్టు చప్పుడు కాకుండా ఇలాంటి అనేక సమావేశాలు జరిగాయి. కోట్ల రూపాయల అవినీతి జరిగిందని బహిరంగంగా ప్రకటించిన ఏ నాయకుడు పట్టించుకోలేదు. ప్రస్తుత కమీషనర్ కంటే ముందు చేసిన ఇన్‌ఛార్జి కమీషనర్ ఒక కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్న ఉధంతాన్ని మరిచిపోక ముందే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం బాధాకరమని కొంత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది భావిస్తున్నారు.

**తప్పుడు బిల్లులను ఆమోదించడానికి సమావేశాలు ఎందుకు ?**

**- కొలిపాక సుజాత, కాంగ్రెస్ కార్పొరేటర్**



చేయని పనులు చేసినట్లు దొంగ బిల్లులను ఆమోదించడానికి జనరల్ బాడీ సమావేశాలు ఎందుకు. అధికార పార్టీ వారికి తగిన మెజారిటీ ఉంది కాదా ? అనవసరంగా ఇతరుల సమయాన్ని వృథా చేయడం ఎందుకు... మీరే ఆమోదించుకోవచ్చు కదా ?, అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారు అనేది ఈ సమావేశం బహిర్గతం చేస్తుంది.



**ఈ బిల్లులపై విచారణ జరిపించాలి**

**- నగునూరి సుమలత రాజు, కాంగ్రెస్ కార్పొరేటర్**

జనరల్ బాడీ సమావేశంకు చేయని పనులు చేసినట్లు ఎజెండాలో అంశాలను పెట్టి బిల్లులను అమోదించడానికి ప్రయత్నించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి.

# ఆల్ఫోర్స్‌లో పౌష్టిక ఆహార వారోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** ఆల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్‌లో ఘనంగా గురువారం పౌష్టికాహార వారోత్సవ వేడుకలు జరిగాయి. విద్యార్థులకు చిన్ననాటి నుండే పౌషిక ఆహారం పట్ల దృష్టి కల్పించాలని, వాటిలో ఉన్న పోషక గుణాల గురించి వారికి తప్పనిసరిగా తెలియజేయాలని తద్వారా వారి శరీరంలో ఉన్నటువంటి భాగాలు అని చక్కగా ఉంటాయని, ఏ రోగాన బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్‌లో వేడుకగా నిర్వహించినటువంటి జాతీయ పౌష్టిక ఆహార దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోజు వారిగా కనీస మోతాదులో ఆహారాన్ని తీసుకోవడం చాలా మంచిదని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని వారు తెలిపారు. పలు అగ్ర దేశాల్లో చాలా మంది ఆహార నియమాలు చాలా కఠినంగా పాటిస్తారని కానీ మన భారతదేశంలో నేటికి చాలా మందికి అవగాహన లేదని కావున ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ధృడంగా ఉండాలని గ్రహించాలని, తగినంత విశ్రాంతి తీసుకుని వారు కలలో అనుకున్న పనులన్ని పూర్తి కావాలనే సంకల్పంతో ముందుకు సాగాలని చెప్పారు. నేటికి చాలా ప్రాంతాలలో చాలా మందికి డబ్బులు లేకపోవడం వలన వారి పిల్లలను పై చదువులకు పంపించడం భారం అవుతుందని భావించి వాటిని విస్మరించడం సోచనీయమని తెలిపారు.



ఐక్యరాజ్య సమితి వారు కూడా పౌష్టిక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఎటువంటి ఇబ్బంది లేకుండా చిన్న పిల్లలందరికి పౌష్టికాహారం అందించడానికై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని, వారందరికి తగిన పారితోషికాలు ప్రకటించారని వారు గుర్తు చేశారు. పౌష్టిక ఆహారమే చాలా మంచి ఆహారం, పౌష్టిక ఆహారం తిందాం, రోగన బారిన పడకుండా జాగ్రత్త పడుదాం అని, పౌష్టికహారం పలు విజయాలకు మూలమని నినాదాలు చేసి వేడుకలను మరింత రెట్టింపు చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటకాలు ఆశ్చర్యం అనిపించాయి. వారం పాటు జరిగే జాతీయ పౌష్టికాహర దినోత్సవాలలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా చాలా మంచి ఆహారం తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కొండంత అండ

**- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

శంకరపట్నం, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ ఆసరా పెన్షన్లు పెట్టి వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు కొండంత అండగా నిలుస్తున్నారని మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండలంలోని వంకాయగూడెం



శివారులో గల మాధవసాయి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకిషన్ మాట్లాడుతూ... యావత్ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆసరా, కళ్యాణలక్ష్మి, వితంతు, రైతు బంధు, భీమా, దళిత బంధు, రజకులకు 200 యూనిట్ల కరెంటు, ముదిరాజ్‌లకు చేపపిల్లలు, గొల్ల కురుమలకు గొర్రెలు లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు, జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఉమ్మెంతల సరోజన, వైస్ ఎంపిపి పులికోట రమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గుర్రం లతా సంపత్, ఎంపిటిసి బొజ్జ కవిత కోటిలింగం, తహశీల్దార్ గూడూరు శ్రీనివాస్ రావు, ఇంచార్జి ఎంపిడివో బషీరోద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మన్లు, అనుబంధ సంస్థల చైర్మన్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లైట్, హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ శిక్షణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి సేవా సమితి, తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యూకేషన్ అండ్ స్కిల్ సిరిసిల్ల, టిఎస్ఆర్ టిసి హకీమ్ పేట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హకీమ్‌పేట్ హైదరాబాద్‌లో ఆర్జీ 2 పరిధిలోని నిరుద్యోగ యువతకు లైట్, హెవీ వెహికిల్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా జిఎం కల్వల ఎ.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ 2 పరిసర, ప్రభావిత, మాజీ ఉద్యోగుల, ఉద్యోగుల పిల్లల నుంచి ఈ శిక్షణకు దరఖాస్తులను కోరడం జరుగుతుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు టిఎస్ ఆర్టీసీ వారు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. లైట్ వెహికిల్ దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 20 నుంచి 28 సంవత్సరాల లోపు వారు అర్హులని, 90రోజులు శిక్షణా కాలమని, 160 సెంటీమీటర్ల ఎత్తు ఉండాలని, లైట్ వెహికిల్ డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా హెవీ వెహికిల్ శిక్షణకు దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 20 నుంచి 30 సంవత్సరా లోపు వారు అర్హులని, శిక్షణ కాలం 30 రోజులని, 160 సెంటిమీటర్ల ఎత్తు ఉండాలని, ఆర్టీఓ ద్వారా జారీ చేయబడిన లైట్ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్, హెవీ ట్రాన్స్‌పోర్టు వెహికిల్ డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అభ్యర్థులు కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన వారుగా చిరునామా కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి, అర్హత గల ఆర్జీ 2 పరిధిలోని వారు ఈ నెల 10లోపు జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో దరఖాస్తును అందజేయాలని సూచించారు.

# ట్రాన్స్‌కో డిఈ శ్రీనివాస్‌కు సన్మానం



**హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** హుజూరాబాద్ సబ్ డివిజన్ ఎడిఈగా పదవి భాద్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను గురువారం హుజూరాబాద్‌లో ట్రాన్స్‌కో ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఎస్సీ, ఎస్టీ కంపెనీ అధ్యక్షులు ఆనందం, ఉపాధ్యక్షులు వెంకటేష్, సెక్రటరీ కిరణ్, హుజూరాబాద్ అధ్యక్షులు మారెపల్లి సంజీవరావు, సెక్రటరీ సొల్లు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో పంచాయతీ కార్యదర్శి



**శంకరపట్నం, ప్రభాత వార్త:** అవినీతి నిరోధక శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీల్లో ఓ పంచాయితీ కార్యదర్శి కక్కుర్తి పడి లంచం డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడి ఏసిబి అధికారులు చిక్కిన జూనియర్ పంచాయితీ కార్యదర్శి కర్ర సత్యనారాయణ రెడ్డి. కరీంనగర్ ఏసిబి, డిఎస్పి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఆముదాలపల్లి గ్రామ పంచాయితీ జూనియర్ కార్యదర్శి కర్ర సత్యనారాయణ రెడ్డి, హన్మకొండలో నివాసం ఉంటున్న వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన వీరమనేని కిషన్ రావు అనే వ్యక్తి ఆముదాలపల్లి శివారులోని 258 సర్వే నంబర్ క్వారీ పనులను నిర్వహిస్తుండగా బండరాళ్ళ తవ్వకాల కోసం కరీంనగర్ పోలీస్ కమీషనర్‌కు ఫోర్ టేబుల్ బాక్స్ పోలీస్ అనుమతులకు 6.6.2002 ధరఖాస్తు చేసుకోగా, పోలీస్ కమీషనర్‌గా ఈనెల 6.6.2022న పోలీస్ కమీషనర్ హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారికి, గ్రామ పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ తీర్మానం కోసం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం క్వారీ యాజమానీ వీరమనేని కిషన్ రావు, ఆముదాలపల్లి గ్రామ పంచాయితీ జూనియర్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డిని సంప్రదించగా 11.08.2022న 10వేల నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం లంచం ఇవ్వాలని డిమాండ్ చేయగా, బాధితుడు కిషన్ రావు ఫిర్యాదు మేరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి నిగా పెట్టి గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద క్వారీ యజమాని వీరమనేని కిషన్ రావు వద్ద పదివేల రూపాయల నగదును జూనియర్ పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా గా పట్టుకుని సత్యనారాయణ రెడ్డి స్వగ్రామం వీణవంక మండలం రెడ్డిపల్లిలో, ఆముదాలపల్లి గ్రామంలో, శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో పూర్తి విచారణ చేసి సత్యనారాయణ రెడ్డిపై కేసు నమోదు చేసి శుక్రవారం ఏసిబి ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు డిఎస్పి భద్రయ్య తెలిపారు. ఈ తనిఖీల్లో ఏసిబి సర్కిల్ ఇన్స్పెక్టర్లు రవీందర్, తిరుపతి, రాము, జాన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్దరణకై టిఆర్టిఎఫ్ నిరసన

**- నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

2004 సెప్టెంబర్ 1 నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేసినందుకు సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లాలోని టిర్టిఎఫ్ ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై భోజన విరామ సమయంలో నిరసన తెలిపినట్లు తంగళపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి తెలిపారు. స్థానిక తంగళసల్లి మండల కేంద్రంలోని నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ టిఆర్టిఎఫ్, ఉద్యోగ ఉపాధ్యాయుల నిరంతర పోరాట ఫలితంగా కుటుంబ పెన్షన్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అదే స్ఫూర్తితో కంట్రిబ్యూటరీ పెన్షన్‌ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఉపాధ్యాయులందరికీ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ఆధారిత కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉపాధ్యాయులు తీవ్రమైన నష్టం చవిచూస్తున్నారని 30 సంవత్సరాల ఉద్యోగ జీవితం తర్వాత కూడా కనీస అవసరాలకు సరిపడు పెన్షన్ పొందలేకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించారని అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ పునరుద్దరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీనివాస్, రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయకచవితి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని పలు గణేష్ మండపాల్లో వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వినాయక నవరాత్రులు పురస్కరించుకుని బుధవారం తంగళపల్లి మండల కేంద్రంలోని డిఎక్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అతిపెద్ద వినాయక విగ్రహానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ మానస రాజు, బిసి సెల్ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, ఎంపీటీసీ కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, అంకారపు రవీందర్, జిల్లా రెడ్డి సంఘం నాయకులు కృష్ణరెడ్డి, హనుమంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం, తెరాస టౌన్ అధ్యక్షులు బండి జగన్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వచ్చిన అతిథులను ఘనంగా డిఎక్స్ యూత్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇటుకల నరేందర్, డిఎక్స్ యూత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## చిన్నలింగాపూర్‌లో నిరుపేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**- ప్రధానమంత్రి మోడీ, ఎంపీ బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నేతలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో 50 మంది నిరుపేదలకు బిజెపి నేతలు ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉజ్వల స్కీం ద్వారా అందిస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ బైరినేని రాము లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పరమేశ్వరి గ్యాస్ ఏజెన్సీ ద్వారా 50 మంది నిరుపేదలకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదల సంక్షేమానికి కృషిచేస్తున్న ప్రధానమంత్రి మోడీ, ఎంపీ బండి సంజయ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ బైరినేని రాము, బీజేవైఎం మండల కార్యదర్శి గుర్రం రాజురెడ్డి, అరుణ్, గ్యాస్ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలి,**

**- ఎస్ఐ లక్ష్మారెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్ఐ లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం తంగళపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పోలీసుశాఖ వారు రూపొందించిన వెబ్‌సైట్‌లో మండప నిర్వాహకులు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాల వద్ద ఖచ్చితంగా రాత్రిపూట ఇద్దరు లేదా ముగ్గురు ఉండాలని తెలిపారు. డీజేలు పెట్టి ఇతరులకు సమస్యను కలిగించవద్దన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని వెల్లడించారు. ఈ సమావేశంలో మండపాల నిర్వాహకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వాడవాడలా వెలసిన వినాయక ప్రతిమలు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రంగి మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు యూత్ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వినాయక మంటపాలు ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్, జడ్పిటిసి గట్ల మీనయ్యలు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందువుల అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంటపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మండలంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి పాడిపంటలు బాగుండాలని వినాయకున్ని వేడుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం రుద్రంగిలో ఓ వినాయక మండపం వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లి గ్రామంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కూతురు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడుగురు లబ్ధిదారులకు సుమారు 161500 రూపాయలు అందజేశామని తెలిపారు. ఈ సహాయనిధి చెక్కుల మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, ఫ్యాక్స్ డైరెక్టర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిరాల భాస్కర్ యాదవ్, ఉపసర్పంచ్ సతీష్ యాదవ్, నాయకులు గొట్ల అయిలయ్య యాదవ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, దేవేందర్, ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ మెంబర్‌కు సత్కారం

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ఇటీవల నేషనల్ హ్యూమన్ రైట్స్(జాతీయ మానవ హక్కుల సేవా సంఘం) రాష్ట్ర కమిటీ మెంబర్‌గా ఎన్నికైన గీస మధు యాదవ్‌ను జిల్లా యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, జిల్లా కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించి, యాదవ జాతి అభివృద్ధి కోసం కృషిచేయాలన్నారు.



## రెడ్డి సంఘం మండల అధ్యక్షున్ని సన్మానించిన రెడ్డి సంఘం నాయకులు

*తంగళపల్లి, ప్రభాతార్త :*

ముస్తాబాద్ మండల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తంగళపల్లి రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన ఏసిరెడ్డి



రాంరెడ్డిని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిల అభివృద్ధికి, ఐక్యతకు కృషిచేయాలని రాంరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి(సింగపూర్, ఎన్ఆర్ఐ), దుమ్మ రవీందర్‌రెడ్డి, గూడ కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మేయిన్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి ఇందిరాచౌక్ వరకు గల మెయిన్ రోడ్డు మధ్యలో ఇటీవల కురిసిన వర్షాలకు మేయిన్ రోడ్డు చెడిపోవడంతో మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులో భాగంగా రోడ్డుపై కంకర వేసి రోలర్‌తో మరమ్మతులు చేస్తున్న తరుణంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయి కంకర తేలింది. దీంతో రాకపోకలకు ప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడింది. వెంటనే స్థానిక అధికారులు లేదా ప్రజాప్రతినిధులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### -- ప్రభుత్వ విద్యను కాపాడుకుందాం

### -- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాలుగో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు 2022 సెప్టెంబర్ 14,15,16 తేదిలలో మొదటిసారిగా ఉద్యమాల పొలిటిగడ్డ అయిన కరీంనగర్ జిల్లాలో నిర్వహించబోతున్నామని దీనిని జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను, మేధావులను పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పైన చాలా సుదీర్ఘంగా చర్చించబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రతిఏటా కోతలు వేస్తూ విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి కూడా సకాలంలో స్కాలర్షిప్ రియింబర్స్మెంట్ రావడం లేదని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కేవలం నెలకు 1500 మెస్ కాస్మోటింగ్ చార్జీలు రావడం జరుగుతుందని, దీని వలన విద్యార్థులకు ఏ విధంగా పౌష్టికాహారం అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభ సందర్భంగా ప్రతి విద్యార్థికి నెలకి 3000 రూపాయల మెస్,కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేయబో తున్నా మని అన్నారు. అదే విధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకొచ్చేంత వరకు పోరాటాలకు సన్నద్ధమయిదామని అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులు మేధావులు ప్రతి ఒక్కరు ఆర్థిక హార్థిక సహకారాలు అందించి జయప్రద మీ వంతు కృషి చేయలని కోరుతున్నామని అన్నారు.



# పార్టీలకు అతీతంగా నిరుపేదలను ఆదుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

### -- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**మల్యాల, ప్రభాత వార్త:**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేద కుటుంబాలకు అత్యవసర సహాయంలో ఖరీదైన వైద్య సహాయం పొందుటకు సిఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గురువారం మల్యాల మండలానికి చెందిన పలువురు వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న బాధిత కుటుంబాలకు మంజూరైన రూ. ఒక లక్ష 40 వేలు విలువచేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక పక్క సంక్షేమపథకాలతో పాటు మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూనే పేదలకు అత్యవసర వైద్య చికిత్స సమయంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్న ఘనత సిఎం కేసీఆర్దేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, మండల నాయకులు మారంపల్లి నారాయణ, ఆగంతం వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని గాలికి వదిలి పొరుగు రాష్ట్రంలో తాయిలాలా..???

**మల్యాల, ప్రభాత వార్త:**


ప్రాణాలర్పించి కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఎందరో అభాగ్యులు వివిధ సంఘటనలో ప్రాణాలు కోల్పోతే పరామర్శించడానికి వీలుకానీ సిఎం కేసీఆర్ పక్క రాష్ట్రం బీహార్ పర్యటనకు వెళ్ళడానికి మాత్రం సమయం దొరకడం కేవలం రాజకీయ ఎత్తుగడలేనని మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరేళ్ల ప్రమాదంలో శ్రవణ్ కుమార్ ఆరోపించారు. టింబర్ డిపోలో జరిగిన ప్రమాదంలో మరణించిన బీహార్ కుటుంబాలకు నష్టపరి హారం ఇచ్చేందుకు సిఎంకి తీరిక దొరకడం తెలంగాణ అల్లం... బీహార్ బెల్లం అయిందని ఆయన విమర్శించారు. ఇటీవల కుటుంబ నియంత్రణ ఆపరే షన్లు వికటించి నలుగురు మహిళలు మృతి చెందితే వారి కుటుంబాలకు కనీసం పరామర్శించడానికి తీరిక దొరకని సిఎం పక్క రాష్ట్రంలో బాధితులను పరామర్శించడానికి మాత్రం సమయం దొరుకుతుందని ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాకుండా వినాయక చవితి సమయంలోనే యావత్ దేశంలోనే దిగ్భ్రాంతి కలిగించిన కొండగట్టు ఘాట్ రోడ్డు బస్సు ప్రమాదంలో 65 మంది ప్రాణాలు కోల్పోతే సిఎం కేసీఆర్ కనీసం పరామర్శించడానికి బాధిత కుటుంబాలను ఓదార్చడానికి సమయం దొరకలేదా..? అని ఆయన ప్రశ్నించారు.



# సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ టిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం మల్యాల తహశీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఈ మేరకు ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తమ డిమాండ్లు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వెంటనే దీన్ని రద్దు చేసి పాత పెన్షన్విధానాన్ని పునరుద్ధరించాలని, విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి విష్ణు, రాష్ట్ర నాయకులు సురేందర్, మండల శాఖ నాయకులు వినోద్, సత్తయ్యతో పాటు సభ్యులు అశోక్ రావు, రఘునందర్ రావు, కిషోర్, సతీష్ రావు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్ తండ్రి మల్లయ్య పెద్దకర్మకు హాజరుకావాలి

### -- గుండేటి ఐలయ్య యాదవ్

**ఓదెల, ప్రభాత వార్త:**

ఉద్యమకారుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి ఈటల మల్లయ్య 11వ రోజు(పెద్దకర్మ)కు భారీగా ఓదెల మండల కేంద్రం నుండి తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.... హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమ రథసారథి అని, ఆస్తులు కరిగిపోతున్న లెక్కచేయకుండా ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలు భరించి అప్పటి సిఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి మన్ననలు పొందారని, ఆయన తండ్రి ఈటల మల్లయ్య పరమపదించిన సందర్భంగా ఈనెల 3వ తేదిన కమలాపూర్ గ్రామంలో 11వ రోజు కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుండే కాకుండా వివిధ మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈటల మల్లయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల గట్టయ్య, కనుకుంట్ల శ్రీనివాస్, గుండేటి సాగర్, బండి తిరుపతి, శ్రీధర్ పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా నల్ల మనోహర్ రెడ్డి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని పలు గ్రామాలలో నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి గురువారం తల 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి నిరుపేదలకు అండగా నిలిచారు. ఓదెల మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన సోమిడి మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులైన సోమిడి లక్ష్మికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారి వారి కుటుంబ సభ్యులు అండగా నిలిచిన నల్ల మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్ర లక్ష్మణ్, మాట్ల రాములు, అప్పని తిరుపతి, గడ్డం శ్యామ్, మాట్ల రాజేశం, గోషిక నర్సింగ్, మాట్ల రాజేశం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో ఆకట్టుకుంటున్న మన ఊరు గణపయ్య

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సైనిక్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం పలువురిని విశేషంగా ఆకట్టుకుంటుంది. మల్యాలలో కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం బస్ షెల్టర్తో పాటు రెపరెపలాడే జాతీయ జెండా, నిత్య జనగణ జాతీయ పతాకం, జనగణమన గీతాన్ని ఆలపించే వైద్యుడు, గ్రామ పంచాయితీ సిబ్బంది, విద్యార్థులు, యువకులు కార్మికుడి రూపంలో జాతీయ జెండాలను సెల్యూట్ చేస్తూ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు మల్యాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



# ఎల్ఐసి ఏజెంట్ల ధర్నా

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఎల్ఐసి ఏజెంట్లు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ లియాఫి ఆల్ ఇండియా ఇచ్చిన పిలుపు మేరకు హుజురాబాద్ బ్రాంచ్ ఎస్ఓ జమ్మికుంట ఆఫీస్ ముందు గురువారం ఎల్ఐసి ఏజెంట్లు నిరసన ప్రదర్శన చేసి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు ఏజెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి...

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

కాంట్రిబ్యూటరి పెన్షన్ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో తలమడుగు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన



కాంట్రిబ్యూటరి పెన్షన్ సీపీఎస్ స్కీంను వెంటనే రద్దు చేసి 1 సెప్టెంబర్ 2004తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీయూటీఎఫ్ మండల శాఖ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ మండల శాఖ సభ్యులు నగేష్, కోశాధికారి రాజు, దేవేందర్, కృష్ణసాగర్, నాగేశ్వర్‌రావులు ఉన్నారు.

## ఆరు నెలల నుంచి మధ్యాహ్న భోజన బిల్లులు రాక కార్మికుల జేబులకు చిల్లులు

**జైనథ్, ప్రభాతవార్త**

మండలంలోని మేడిగూడ రోడ్ జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ముందు మధ్యాహ్న భోజన కార్మికులు 6 నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికులు పర్చాకి లక్ష్మీబాయి మాట్లాడుతూ 6 నెలల నుంచి మధ్యాహ్న భోజనం చేస్తున్న మాకు బిల్లు, గౌరవ వేతనం 1000 రూపాయలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం తర్వాత కూలి పనులు చేస్తూ డబ్బులు సమకూర్చుకోని ఇప్పటి వరకు పిల్లలకు ఇబ్బందులు రాకుండా ప్రయత్నం చేశారం కానీ బిల్లు గౌరవ వేతనం రాక జేబులకు చిల్లులు పెడుతున్నాయి తప్ప 6 నెలల నుంచి నయ పైసా కూడా రాలేదన్నారు. ఈ ధర్నాకు జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల యాజమాన్య చైర్మన్లు, పోలవేణి ఆడెల్లు, మహేందర్ సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో కమలబాయి, శాంతబాయి, లక్ష్మీబాయి, ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘననాథుల సందడి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా వినాయక చవితిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వినాయకుడి విగ్రహాలను జిల్లా కేంద్రంలోని వారి వారి మండపాలలోకి తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో 9 రోజుల పాటు, నవరాత్రులలో ఘనంగా బొజ్జ గణపయ్యకు పంచపక్ష పరవన్నాలతో ప్రత్యేక పూజలు చేశారు. తలమడుగు మండల కేంద్రంలో వినాయక చవితిలో భాగంగా వినాయకులను ఆదిలాబాద్ నుంచి తీసుకొచ్చి గ్రామంలో వినాయకులను గ్రామ వీధులలో డీజే చప్పులతో యువకులు గణపతి బొప్ప మోరియా అంటూ సందడి చేశారు.







## కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి

**సిరికొండ, ప్రభాతవార్త**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూగ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల, రాయిగూడలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మూగ శ్రీనివాస్ మాట్లాడుతూ సీపీఎస్ కాంట్రిబ్యూషనరి పెన్షన్ స్కీం విధానం వల్ల సెప్టెంబర్ 1, 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ లేకుండా పోయిందని వాపోయారు. ఈస్కీం ద్వారా నియామకై రిటైర్ అయిన ఉద్యోగులకు ఆసరా పింఛన్ కన్నా తక్కువ పెన్షన్ లభిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు కె.లవ్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశికాంత్, ఉపాధ్యాయులు విజయ్, ప్రకాష్, గంగారాం, విద్యాసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని లంబాడీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. గురువారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో పవన్ చంద్రకు అందజేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల పద్ధతిలో ఇవ్వడం లేదని, ఎస్సీ, ఎస్టీలకు భారీ అన్యాయం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసీల అందరికీ సమానమైన మార్కును నిర్ణయించడం జరుగుతుందని, ఇది కరెక్ట్ కాదని బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ప్రకారం ముందులాగా అమలు చేయడం లేదని, ముందులాగా అమలు చేసినట్లయితే ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# ఆదిలాబాద్ వార్త



## గులాబీ పురుగుల నివారణపై అవగాహన

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

మండలంలోని దేవాపూర్ గ్రామ పరిధిలో గల పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి ఏవో మహేందర్ పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను నివారణ చర్యలను వివరించారు. ఎకరానికి 8-10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. గులాబీ రంగు పురుగు నివారణకై ప్రోఫినో ఫోన్ 2ఎంఎల్ లీటర్ తయోడి ఫోర్ట్స్, 1-5గ్రామ లీటర్ ఇమయోక్టిక్ బెంజోయెట్ 0.5గ్రామ లీటర్ క్లోరింట్రను కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లావణ్య రైతుబంధు కో ఆర్డినేటర్ అశోక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఆరోగ్యం శిబిరం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో ప్రజల కోసం ప్రజల అవసరాల నిమిత్త సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మెడికల్ క్యాంపును గురువారం నిర్వహించామని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్‌కుమార్ అన్నారు. ప్రజలందరికీ కూడా ఒళ్లు నొప్పులు బీపీ షుగర్ ఇతర ఆరోగ్య సమస్యలపై డాక్టర్లను మెడికల్ సిబ్బందికి చూయించుకున్నారు. అనంతరం మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కాలనీ వాసులు, డాక్టర్స్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘన నివాళి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రత్నపూర్ డైరెక్టర్ మోతేరాం అనారోగ్యంతో మరణించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో రత్నాపూర్ డైరెక్టర్ మోతిరాం చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. అనంతరం సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ పద్మాకర్‌రెడ్డి, సీఈఓ శ్రీనివాస్, డైరెక్టర్లు మందిరం సుధాకర్, ఆశమ్మ, లక్ష్మి, ప్రతాప్, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది సాగర్, గంగయ్య, బింరపు సత్యనారాయణ పాల్గొన్నారు.



# హిందూ, ముస్లిం పండుగలకు అనుమతులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

హిందూ, ముస్లిం పండుగలకు అనుమతులు ఇవ్వబడిందని భైంసా ఏఎస్పీ కిరణ్‌ఖారే అన్నారు. భైంసా పట్టణంలో డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏఎస్పీ కిరణ్‌ఖారే మాట్లాడారు. గత ఏడాది గణేష్, దుర్గామాత నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, భైంసా పట్టణం అభివృద్దికఇ నాంది పలికిందన్నారు. ప్రశాంత వాతావరణం నెలకొందని ఏఎస్పీఅన్నారు. ఈయేడాది కూడా గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా జరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. డీజెలకు అనుమతి లేదన్నారు. గణేష్ శోభాయాత్రలో రెండు బాక్సులకు మాత్రమే అమర్చుకోవాలని, అదనంగా పెట్టకూడదని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.









## గణపయ్యకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగ సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన నివాసంలో ప్రతిష్టించిన గోమయ గణేషునికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు తొలి పూజ నిర్వహించారు. మంత్రి సతీమణి విజయలక్ష్మి ఇతర కుటుంబ సభ్యులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పజ్రలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీర్వాదాలతో విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.



## సతీమణి జన్మదినం సందర్భంగా అన్నదానం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

పట్టణంలో సత్యసాయి ట్రస్ట్ ఏర్పడి దాదాపు పది సంవత్సరాల కాలం నుంచి నేటి వరకు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి ఆదిలాబాద్‌లో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగానే బుధవారం సాకటి దశరథ్ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నేడు తన భార్య సాకటి వనతి జన్మదిన సందర్భంగా గురువారం ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్లు, పేషెంట్ల తరపున వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.2లో వినాయక స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తల్లిదండ్రులు చూపిన మార్గంలోనే నడిచి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల వల్ల శారీక దృఢత్వానికి, సమాజంలో కలిసి మెలిసి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామ స్థాయి క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు ఈశ్వర్‌దాస్, బీజేపి నాయకులు మరీష్‌బాబు, ఎంపిటిసి వికాస్ గరామి, ఉపాధ్యాక్షుడు రన్వీర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి కార్తిక్, ఉపాధ్యాక్షుడు సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్, అమిత్, మాణిక్, గోసాయి, సర్దార్, రాజన్ మండల్, చక్రభతి, తదితరులు పాల్గొన్నారు.



## ఆసరా పింఛన్‌లతో కొండంత భరోసా

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

ఆసరా పింఛన్‌లు ఎంతో మందికి కొండంత భరోసా అని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అడ గ్రామంలో కొత్తగా మంజూరైన ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో రైతుభీమా, కళ్యాణలక్ష్మి, కేసిఆర్‌కిట్, అమ్మఒడి పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఈ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ ప్రకాష్, ఉప సర్పంచ్ గణపతి, గ్రామస్థులు, టీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## బాల్యం నుంచే హక్కులపై అవగాహన అవసరం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు

**జైనూర్, ప్రభాతవార్త**

బాల్యం నుండే పౌరులకున్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కెరళా గ్రామర్ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల కౌన్సిల్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ద్వారా విద్యార్థులకు క్లాస్ లీటర్, పాఠశాల లీడర్‌లను ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఇలా చేయడంతో విద్యార్థులకు ఎన్నికలపై, ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందని, అదే విధంగా ఎన్నుకోబడిన విద్యార్థులకు బాధ్యత తెలుస్తుందన్నారు. ఈలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాఠశాల యాజమాన్యం శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్టట హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపడేల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కనక గంగారాం, ఉప సర్పంచ్ షేక్ అబ్బు, టీఆర్ఎస్ యువనాయకుడు జన్నవార్ పవన్, పాఠశాల కరెస్పాండెంట్ షేక్ జమీల్, పాఠశాల ఇంచార్జి షేక్ అచల్, ఉపాధ్యాయులు ఇందుల్, ఉద్దవ్, గెడాం రూపా, అస్మా, షేక్ ఆలం, సాజెదా, సుఖదేవి, సంగీత, జయశ్రీ, మైమూన, స్వాతి, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కనక యాదవ్‌రావు

## మండల సర్వసభ్య సమావేశం

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సూర్య గార్డెన్‌లో వచ్చే ఈనెల 2న మండల సర్వసభ్య సమావేశంతో పాటు మండలానికి మంజూరైన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం 11.30గంటలకు ఉంటుందని ఎంపీడీఓ అబ్దుల్ సమద్ మంగళవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి నిర్ణిత సమయంలో హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా నూతన పింఛ్లను పంపిణీ చేయబడుతుందని సూచించారు.

## వైద్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో ఆగస్టు 25వ తేదీన 34 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయి. ఆస్పత్రిల్లో సరైన సదుపాయాలు లేకపోవడంతో ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు చనిపోవడంతో పాటు ఏడుగురు మహిళలు ప్రాణ పాస్థితిలో ఉన్నారని, ఈ ఘటనకు పూఇర్త బాధ్యత వహిస్తూ వైద్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, బాధిత కుటుంబాలకు 50లక్షల ఆర్థిక సాయం అందించి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి నిర్మాణం చేయించాలని, ప్రభుత్వ ఆస్పత్రులన్నింటికీ సరైన సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిలు రత్నపురం రమేశ్; మెస్రం జంగుబాపు, జిల్లా మహిళ కన్వీనర్ ప్రేమ కళ, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ కాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తెర్ల లక్ష్మణ్‌యాదవ్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి మిలింద్‌కుమార్, ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, ఆదిలాబాద్ అసెంబ్లీ మహిళా కన్వీనర్ విమల, జైనథ్ మండల కన్వీనర్ రావుల పోచన్న పాల్గొన్నారు.



# రాబోయే రోజుల్లో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం

* రక్షణతో కూడిన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం * శ్రీరాంపూర్ జియం బి.సంజీవరెడ్డి
* ఆగస్టు నెలలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

నస్పూర్, ప్రభాతవార్త



2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను శ్రీరాంపూర్ ఏరియాకు కేటాయించిన నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో సాధిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనులలో ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకుల సహకారంతో రికార్డు స్థాయిలో 108 శాతం ఉత్పత్తి సాధించి సింగరేణిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించడంలో సంస్థ ముందుంటుందని, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జియం అన్నారు. ప్రమాదరహిత ఏరియాగా శ్రీరాంపూర్‌ను నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో శ్రీరాంపూర్ ఏరియాలో 3 ఆర్వో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయనున్నట్లు జియం తెలిపారు. గత నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో రెండు పర్యాయాలు రక్తదాన శిబిరాలు నిర్వహించామని, ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో అవసరమైన మౌళిక వసతులు కల్పించడంతో పాటు అవెన్యూ ప్లాంటేషన్ చేపడతామన్నారు. గత నెలలో పలువురు బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ పదోన్నతి పత్రాలు అందించామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) పి.గోవింద రాజు, డిజియం (ఐఈ) చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త



## పత్తి పంటను ధ్వంసం చేసిన దుండగులు

బెజ్జూర్, ప్రభాతవార్త



మండలంలోని మర్తిడి గ్రామానికి చెందిన రైతు కుడిమేత భగవాన్ శైలజ దంపతులు గురువారం వారి పత్తి పంటను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారంటు చేనులోనే కన్నీంటి పర్యాంతమయ్యారు. అప్పుతెచ్చి పంట వేసుకుంటే ఇలా పాడు చేయడం తమకు అపార నష్టాన్ని మిగిల్చిందని ఈ భూమి పంట తప్పా తమకు ఏమీ లేదని, ఐదుగురు పిల్లలు ఉన్నారని, తాము ఎలా బ్రతికేదంటూ పంట చేనులోనే రోధించారు. తమకు ఆత్మహత్యే మిగిలిందని, అధికారులు పంటను నష్టం చేసిన దుండగులను పట్టుకుని తమకు తగిన న్యాయం చేయాలని ఆ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- ట్రస్మా ఆధ్వర్యంలో సిమ్స్ ఒలంపియాడ్ టెస్ట్

నస్పూర్, ప్రభాతవార్త

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 135వ జయంతిని పురస్కరించుకొని సంఘాలకు అతీతంగా మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఈనెల 4న రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రప్రాణి తెలిపారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిసి ఎడ్ల మహేష్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లను కోరారు. ట్రస్మా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు సిమ్స్ ఒలంపియాడ్ టెస్టులు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి టెస్టు ఉపయోగపడుతుందని, ఈనెల 8వ తేదీలోగా విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, ఉపాధ్యక్షుడు సూదం శ్రీనివాస్, నస్పూర్ మండల కోశాధికారి సత్యనారాయణ, కరస్పాండెంట్‌లు డి. రామక్రిష్ణా రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ కుటుంబానికి అండగా దక్కన్ పీస్ వెల్ఫేర్ సొసైటి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ఒక నిరుద్యోగ కుటుంబానికి దక్కన్ పీస్ వెల్ఫేర్ సొసైటి అండగా నిలిచింది. మూతపడ్డ కిరాణా దుకాణానికి సరుకులు ఇప్పించి సొసైటి సభ్యులు మరల ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటి సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా సొసైటి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. పేదలకు ఆర్థికంగా ముందడుగు వేయించడంలో ముందుంటామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్‌ఖాన్, సమీఖాన్, ఉపాధ్యాక్షుడు ఖుర్షిద్, సద్దాం, అబ్దుల్ హర్షద్, అక్రమ్‌ఖాన్, రిజ్వాన్, బంక శివ, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పరిశ్రమలను కాపాడండి

- బ్రిక్స్ యూనిట్ల యజమానులు

నస్పూర్, ప్రభాతవార్త

యాష్‌తో బ్రిక్స్ తయారు చేసే చిన్న పరిశ్రమలను కాపాడాలని ఆ పరిశ్రమల యజమానులు కోరుతున్నారు. గురువారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో ఉన్న బ్రిక్స్ తయారు చేసే మైక్రో యూనిట్లు నేడు కష్టాల్లో ఉన్నాయని తెలిపారు. గతంలో ప్రభుత్వాలు విధించే జరిమానాలు తప్పించుకోవడానికి ఎన్టీపిసి, ఎస్టీపిపిలు చిన్న పరిశ్రమల యజమానులకు యాష్ ద్వారా ఇటుకలు ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చి వారికి యాష్‌ను ఉచితంగా వారే సరఫరా చేసే వారని, అలా ప్రారంభించి నామమాత్రపు రేటు అంటూ ప్రస్తుతం టెండర్ల ద్వారా అమ్మడం దారుణమన్నారు. యాష్‌ను సిమెంట్ కంపెనీలు కూడా వాడుతున్నాయని, ఆ కార్పోరేట్ కంపెనీలు టెండర్లలో పాల్గొని ఇష్టారీతిన రేటు పెంచి చిన్న పరిశ్రమల నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తే వారి వాహనాలను అడ్డుకుంటామని తెలిపారు. పరిశ్రమల నిబంధలన ప్రకారం స్థానికంగా ఉన్న పరిశ్రమలకు 20 శాతం కేటాయింపు కోసం కోర్టును ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది యాష్ క్లియరెన్స్ విషయంలో ఎన్టీపిసి, ఎస్టీపిపిలు ప్రభుత్వానికి లక్షల రూపాయాల్లో జరిమానాలు చెల్లించినట్లు తెలిపారు. కార్పోరేట్ సంస్థలు తన్నుకు వంద రూపాయలలోపు టెండర్ వేసి చిన్న పరిశ్రమలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు రాజారెడ్డి, రాం రెడ్డి, దేవేందర్ రెడ్డి, వీరాస్వామి, కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.






## బదిలీపై వెళ్తున్న విద్యుత్ ఏఈకి సన్మానం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ టౌన్ విద్యుత్ ఏఈ ఇమ్రాన్ ఉల్ హక్ రెబ్బెన సబ్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏడీఈ శ్రీనివాస్, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెమోంటో అందజేసి తస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈ ఇమ్రాన్ ఉల్ హక్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 327 జిల్లా సెక్రటరి ఎమ్మాజి సతీష్, ఫోర్ మెన్ భూమయ్య, 1104 డివిజన్ ప్రెసిడెంట్ మురళీ, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికి ఆసరా పెన్షన్‌లు

సిర్పూర్(టి), ప్రభాతవార్త

సిర్పూర్(టి) మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో అర్హులైన వారందరికి ఆసరా పెన్షన్ స్మార్ట్ కార్డులు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని సంక్షేమ పథకాలు మరెక్కడ లేవని ఈ ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. వికలాంగులకు రూ. 3016, ఇతరులకు రూ. 2016 పెన్షన్ అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, జడ్పిటిసి నీరటి రేఖ, సత్యనారాయణ, ఎంపిపి చునర్‌కర్ సువర్ణ ఒమాజి, వైస్ ఎంపిపి సత్యనారాయణ, ఎంపిటిసి సోహెల్ అహ్మద్, కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, పలువురు సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



## సిపిఎస్ విధానం రద్దు చేయాలి

దహెగాం, ప్రభాతవార్త

జాతీయ పెన్షన్ పథకం రద్దు చేయాలని పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు కంబాల జయేందర్ అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాటి కమిటి పిలుపు మేరకు గురువారం నాడు ప్రతీ ఉద్యోగ ఉపాధ్యాయులు విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా జరుపుకోవాలని ,సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యత కాదు కేంద్రమే నిర్ణయం తీసుకోవాలని తప్పించుంకుటుందని ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా పరిగణమించిన సీపీఎస్ విధాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, ఉపాద్యాయులు శ్రీనివాస్, రాజు,మోహన్, అనిత, సదానందం, స్రవంతి, ప్రణితలు పాల్గొన్నారు.





# కొలువుదీరిన గణనాథులు

**★ ఆనందోత్సహాల నడుమ నవరాత్రోత్సవాలు ప్రారంభం ★ వాడవాడలా వెలిసిన మండపాలు ★ మట్టి వినాయకులకు ప్రాధాన్యత**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

గణపతి నవరాత్రోత్స వాలు కాగజ్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విఘ్నాలను తొలగించే వినాయక చవితి వేడుకలను బుధవారం భక్తులు నులపండువగా ఆరంభించారు. ఇళ్ల వద్ద మట్టి విగ్రహాలతో వేడుకలు జరుపుకోవడంతో పాటు వీధుల్లో, కూడళ్లలో, వాడ వాడనా మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసి గణనాథుడిని కొలువు దీర్చి ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల మండపాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేయడంతో ఆకట్టుకుంటున్నాయి.

**మట్టి వినాయకులకు ప్రాధాన్యత...**

ఈ సారి ఇళ్లతో పాటు పలుచోట్ల మండపాల్లో మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన బక్తులు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమి చ్చారు. భక్తుల్లో అవగాహన పెరగడంతో మట్టి వినాయకులకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు. పలు సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణి చేశారు. కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి,మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్, నాయకులు కలీంలు గ్రామ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేశారు.

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్‌పంప్ ఏరియాలో గల శ్రీ సాయి గణేష్ మండలిలో ఏర్పాటు చేసిన వినాయకుడికి వినాయక విగ్రహ దాత పర్ష చంద్రశేఖర్ జ్యోతి దంపతులు తొలి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి కమిటి సభ్యులు సాయి ప్రసాద్, వెంకటరమణ, హరి, దహెగాం తహసీల్దార్ రాంమోహన్, పద్మశాలీ సేవా సంఘం కాగజ్‌నగర్ మాజీ అధ్యక్షుడు సామల రాజయ్య, కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

గణేష్ నవరాత్రుల్లో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయిరాం గణేష్ మండలి వద్ద గురువారం చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్ వందన దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం గణేష్ మండపంలో వినాయకుడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యకమ్రంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

వినాయక చవితి వేడుకలను జిల్లా కేంద్రంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రంలో సుమారు 40కి పైగా భక్తులు గణేష్ మండపాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ కోవలక్ష్మి తన నివాసంలో గణనాథుడి విగ్రహం ప్రతిష్టాపించి ప్రతేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశుడు తమ జీవితాల్లోని విఘ్నాలను తొలగించాలని వేడుకులున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారు గణేశుడి మండపాలు ఏర్పాటు చేశారు. అనంతరం మండపాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.













# భూసేకణ పనులు త్వరగా పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త



కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ , అదనపు కలెక్టర్ రాజేశం, జాతీయ రహదారి నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కొరకు భూ సేకరణలో భాగంగా పెండింగ్ అవార్డులు, అనుమతుల కొరకు పనులను వేగవంతం చేయాలని, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు కాలువతో పాటు జిల్లాలోని చెరువులు,కాలువలకు సంబంధించి సర్వే త్వరగా పూర్తిచేసి పనులు చేపట్టాలని, భూములు కోల్పోయిన పట్టాదారులకు నష్టపరిహారం జమచేయాలని, భూనిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కోర్టులో ఉన్న భూ సంబంధిత కేసులపై వారు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సురేష్, ఆర్‌డిఓ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు అధికారి రవీందర్‌రావు, ఎస్ఓటు జీఎం కేహెచ్ఎన్ గుప్త, నీటి పారుదల శాఖ ఈఈ జె.గుణవంత్‌రావు, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## బంగారు పతకాలు సాధించిన ఆదివాసి పీఈటీలు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త





ఆగస్టు 26,27వ తేదీలలో హైదరాబాద్‌లోని జింకానా మైదానంలో జరిగిన ఆల్‌ఇండియా సీవిల్ సర్వీస్ (2022) క్రీడల్లో కుమ్రం భీం జిల్లాకు చెందిన పీఈటిలు బంగారు పతకం సాధించినట్లు ఐటీడిఏ పీడి ఆత్రం చొక్కారావు తెలిపారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల పంగిడి మదార పీఈటి గుండం లక్ష్మణ్ జావలింగ్ త్రోలో బంగారు పతకం, బెజ్జూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల పీఈటి మంగవతి జావలింగ్ త్రో మరియు డిస్కస్ త్రోలో బంగారు పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. వీరిద్దరు కూడా ఆదివాసి క్రీడాకారులు కావడం జిల్లాకు గర్వించదగ్గ విషయమని ఆదివాసి ఉపాధ్యాయ అసోసియేషన్ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఆదివాసి క్రీడాకారులు ముందుకు సాగాలని రాష్ట్ర కార్యదర్శి మెస్రం గంగారాం సూచించారు. కుమ్రం భీం జిల్లాకు చెందిన ఇద్దరు ఆదివాసి క్రీడాకారులు బంగారు పతకం సాధించడంతో ఆదివాసిలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## భజరంగ్‌దళ్ రాష్ట్ర నాయకులను సన్మానించిన డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణానికి విచ్చేసిన భజరంగ్‌దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి వేమూరి రాములు గౌడ్, మంచిర్యాల జిల్లా ఉపాధ్యాక్షులు సందుపట్ల మొగిలయ్య, జిల్లా కార్యదర్శి చెరువు శశికిరణ్‌లను సిర్పూర్ నియోజకవర్గ బీజేపి నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు శాలువాతో ఘనంగా సత్కరించారు. సన్మానించిన వారిలో అడ్వకేట్ వాడపల్లి విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, అంగల్ల సంతోష్, శంకర్, తదితరులు ఉన్నారు.

## పిడుగు పడి ఎద్దు మృతి

జైనూర్,ప్రభాతవార్త



మండలంలోని జెండాగూడ గ్రామ పంచాయతీలోని జాంగూడా గ్రామానికి చెందిన మెస్రం జంగు అను రైతుకు చెందిన ఎద్దు పిడుగు పడడంతో మృత్యువాత పడింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం... రోజు మాదిరిగానే చేను పనులకు పశువులను తీసుకెళ్లాడు. మెరుపులు, వర్షం రావడంతో ఇంటికి తీసుకొచ్చే సమయంలో ఎద్దుపై పిడుగుపడింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతిచెంది. రైతు కంటతడి పెట్టుకోగా విషయం తెలుసుకున్న ఎంపీపీ కుమ్ర తిరుమల సంఘటన వివరాలు అడిగి తెలుసున్నారు. ఆర్థిక సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# కొలువుదీరిన గణనాథుడు

మొదటి పేజీ తరువాయి

ఒకే వీధిలో 5 నుంచి 7 వరకు వినాయక మూర్తులను నిలుపగా వాటిని తీసుకురాగానే సందడి నెలకొంది.. తమ వీధి వినాయకుడు ఎలా ఉన్నాడో చూసేందుకు ఆయా ప్రాంతాల భక్తులు తరలివచ్చి తమ సెల్‌ఫోన్‌లో బంధించుకున్నారు. భక్తిపాటలు, భజనలు, పూజలతో నగరమంతా మార్మోగింది. నిర్వాహకులు 91 రోజుల కార్యక్రమాల వివరాలు తెలిపారు. పలు చోట్ల భారీ సైజుల్లో ఉన్న వినాయకులను క్రేన్ల సాయంతో నెలకొల్పారు. విద్యుద్దీపాలు, ప్రత్యేక హంగులతో మంటపాలను తీర్చిదిద్ది అందరి దృష్టిని ఆకర్షించారు. ఆలయాల్లో విఘ్నేశ్వర మూర్తులను ప్రతిష్టించి పూజలు జరిపారు. ప్రకాశం గంజ్‌లోని వరసిద్ది వినాయక ఆలయ కమిటీ , గంజ్ వర్తక సంఘం ఆద్వర్యంలో గణనాథునికి భక్తులు పూజలు జరిపారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు హాజరై పూజలు చేశారు. మంత్రి మాట్లాడుతూ వినాయకుని దయతో అందరికీ శుభాలు చేకూరాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి కమలాకర్ అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అడిషనల్ కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి శ్యాం ప్రసాద్‌లాల్, అడిషనల్ డిసిపి చంద్రమోహన్, ఏసిపి తుల శ్రీనివాసరావు పూజలు జరిపారు. కార్యక్రమంలో





కార్పోరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు, వ్యాపారులు, నాయకులు పాల్గొన్నారు. టవర్ వద్ద గణనాథున్ని ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సంధర్బంగా మంత్రి గంగుల , మేయర్ సునీల్‌రావు పూజలు జరిపారు. అనంతరం గాంధీరోడ్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మంత్రి, మేయర్ పూజలు చేశారు. ఉదయం రాంనగర్‌లో మిత్ర యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మంత్రి, మేయర్ పూజలు జరిపారు. భగత్‌నగర్‌లో భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య యూత్ క్లబ్, ఆదర్శ యూత్ క్లబ్, గణేష్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుల వద్ద, రామచంద్రాపూర్ కాలనీలో మేయర్ సునీల్‌రావు పూజలు చేశారు. పాతబజార్ ఒకటవ నెంబర్ వినాయకుని వద్ద భక్తులు, నగర వాసులు హాజరై పూజలు చేశారు. శాస్త్రి రోడ్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద జరిగిన పూజల్లో కార్పోరేటర్ ఐలేందర్ యాదవ్, నిర్వాహకులు పాల్గొన్నారు. రాంనగర్‌లో సత్యనారాయణ స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయంలో నెలకొల్పిన వినాయకు మంటపం వద్ద డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ పూజలు నిర్వహించారు.

## రెండవ విడత వీధి వ్యాపారులకు రుణాలివ్వాలి

- అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్





**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** వీధి వ్యాపారులకు రెండవ విడత పిఎం స్వనిధి రుణాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కరీంనగర్ జిల్లా బ్యాంకు మేనేజర్లు, రీజినర్ల మేనేజర్లు, లీడ్‌డిస్ట్రిక్ట్ మేనేజర్, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బందితో సమీక్షించారు. వీధి విక్రయదారులకు రూ.10 వేలు, 20 వేలు రుణాలు మంజూరును వీలైనంత త్వరగా మంజూరు చేయాలని ఆదేశించారు. పదివేల రూపాయల రుణాన్ని పూర్తిగా ఎవరైతే చెల్లించారో వారందరికీ రెండో విడత క్రింద రూ.20 వేల రుణాన్ని సత్వరమే అందజేయాలని ఆదేశించారు.పూర్తయిన రుణాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పెట్టాలని కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో పెండింగ్‌లో ఉన్న షెల్టర్ ఏజెన్సీ నియామకం, కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, మున్సిపాలిటీలలో పెండింగ్‌లో ఉన్న స్ట్రీట్ వెండింగ్ జోన్స్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. సమావేశంలో మెప్మా పిడి రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, సంబంధిత బ్యాంకు మేనేజర్లు, మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన మొక్కలన్నీ వందశాతం బ్రతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త :** అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్ల వెంబడి నాటిన మొక్కలన్నీ వందశాతం బ్రతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం ఆయన వేములవాడ మున్సిపాలిటీ కార్యాలయం- కోరుట్ల బస్టాండ్ రోడ్డు, చెక్కపల్లి-కాశాయపల్లి, వేములవాడ ˊ-అయ్యోరుపల్లి, మల్లారం-జయవరం, వేములవాడ-నందికమాన్ రోడ్ల వెంబడి నాటుతున్న మొక్కలను సంబంధిత మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో రోడ్ల వెంబడి 6 వేల 500 మొక్కలను అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటడం జరుగుతుందని తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి మొక్కకు ట్రీ గార్డు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, క్రమం తప్పకుండా మొక్కలకు నీటిని అందిస్తూ పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మొక్కలను పర్యవేక్షణ బాధ్యత ప్రత్యేకంగా జిల్లా అధికారులకు అప్పగించడం జరిగిందని, ప్రతివారం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.

**డే కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు:** వేములవాడ పట్టణంలో వయో వృద్దుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయాల సముదాయంలో ప్రస్తుతం ఉన్న సిడిపివో కార్యాలయాన్ని అభివృద్ధి చేసి వయో వృద్దుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్‌గా



నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజంను కలెక్టర్ ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో వయో వృద్దులు వేచి ఉండడానికి హాల్, ఆట వస్తువులు క్యారమ్, చెస్ అలాగే ఫిజియోథెరపీ, క్రీడా, వ్యాయామ వస్తువులు, కూర్చోవడానికి బెంచీల సదుపాయం కల్పించవలసిందిగా ఆదేశించారు. భవనంపై మొదటి అంతస్తు నిర్మాణం కోసం మున్సిపల్ అధికారులకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రావు, తహసీల్దార్ రాజు, తదితరులు ఉన్నారు.

## దళిత బంధు అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** దళితబంధు కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి పథకం అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లను సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో దళితబంధు పథకం అమలుపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివో, క్లస్టర్, గ్రౌండింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితబంధు అధికారులు అధిక ప్రాధాన్యతను ఇచ్చి దళితబంధు అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నారు. లబ్దిదారులకు పథకాన్ని మంజూరు చేసే ముందు ఇదివరకు మంజూరు చేసిన యూనిట్లను పరిగణలోకి తీసుకోవాలని, ఎక్కడ కూడా పొరపాట్లు జరగడానికి ఆస్కారం లేకుండా అధికారులు సమిష్టిగా కృషి చేసి జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 90 శాతం దళితబంధును అమలు చేసుకోవడం జరిగిందని, మిగిలిన 10 శాతం అమలులో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన అనంతరం చెక్‌మెమోను జారీ చేయాలని, తదనంతరం పరిశీలించి యూనిట్లను మంజూరు చేయాలని పేర్కొన్నారు. ప్రతి క్లస్టర్ వారీగా వ్యవసాయ, మ్యానిఫ్యాక్చరింగ్, డైరీ, పౌల్ట్రీ, రిటైల్, ట్రాన్స్‌పోర్టు, మొదలగు వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్‌లాల్, గరిమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, క్లస్టర్ అధికారులు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అదికారి చంద్రశేఖర్ గౌడ్, డిఆర్‌డివో శ్రీలతరెడ్డి, ఎల్‌డిఎం ఆంజనేయులు, జిల్లా అధికారులు శ్రీధర్, వీరబుచ్చయ్య, రవీందర్, నవీన్ తదితరులున్నారు.

## ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై వీడియో కాన్ఫరెన్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై గురువారం సింగరేణి భవన్ నుంచి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏరియాలలో ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై, యాక్షన్ ప్లాన్, ఓవర్ బర్డెన్ తొలగింపు పనులలో మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు, గత నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చర్చలు, సిహెచ్‌పిలు, ఓపెన్ కాస్ట్ గనుల పురోగతిపై తదితర విషయాలపై కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహర్, ఓసిపి 3 పివో జి.మోహన్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారి వకీలుపల్లి మైన్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్‌కు ఏరియా జిఎం ఎ.మనోహర్ తెలిపారు.

